ఆంధ్ర సచిత్ర వారపత్రిక

	రు	న పై
సంవత్సరం చందా	13	00
అర్ధ సంవత్సరం చందా	6	50
విడి ప్రతి		25

భారతి (సాహిత్య మాసపత్రిక)

సంవత్సరం చందా	12	00
అర్ధ సంవత్సరం చందా	6	00
విడి ప్రతి	1	00

ఆంధ్రపత్రిక

Regd No. M 1118

FOUNDER DESODHARAKA K NAGESWARA RAO

సంపుటం : 50 సంచిక 65

బుధవారం 5-6-1963

THE ANDHRA PATRIKA - MADRAS

6 పుటలు 7 నయాపైసలు

కవిరాజ్ ఎన్ ఎన్ సేన్ వారి
సిద్ధ మకరధ్వజ
శరీరములోని అశక్తతను అణగద్రొక్కి మెదడుకు అవయవములకు ఉత్తేజాన్ని కలిగించును
కవిరాజ్ ఎన్ ఎన్ సేన్ & కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్
18/1, 19 లోయర్ చిత్పూర్ రోడ్, కలకత్తా - 1

దురాక్రమణప్రతిఘటనలో భారతప్రజలపట్టుదల:

కెనెడీకి రాష్ట్రపతి వివరణ

అమెరికాఅధ్యక్షునితోడా.రాధాకృష్ణన్ 70 నిమిషాలసేపు ఏకాంత గోష్ఠి

పాకిస్తానుతో సంబంధం వల్ల సహాయ కార్యక్రమానికిఅంతరాయంఏర్పడుతున్నట్లుసూచన

వాషింగ్టన్, జూన్ 4:

భారతదేశం స్వీయ స్వాతంత్ర్య సంరక్షణార్థమే కాక, యావదాగ్నేయాసియా క్షేమం నిమిత్తంకూడా చైనాను ప్రతిఘటించటానికి కృతనిశ్చయమైనట్లు రాష్ట్రపతి రాధాకృష్ణన్ నిన్న సాయంత్రం అమెరికా అధ్యక్షుడు కెనెడీకి తెలిపినట్లు తెలిసింది. వా రిరువురూ వైట్ హౌస్‌లో 70 నిమిషాలసేపు సమాలోచనలు సాగించారు చైనా దండయాత్ర అనంతరం భారతదేశంలో పరిస్థితినీ, ప్రస్తుత సైనిక సన్నాహాలనూ గురించి చెబుతూ శ్రీ రాధాకృష్ణన్ ఈమాట లన్నారు

దానిపై శ్రీ కెనెడీ, పాకిస్తాన్ తెలుపుతున్న అభ్యంతరం దృష్ట్యా, భారతదేశానికి దీర్ఘకాల సైనిక సహాయం చేయటంలో అమెరికాకుగల చిక్కులను వివరించారట. స్వరాజ్యం మాత్రమే అయిన భారత దేశం సైనికమైత్రిగల పాకిస్తాన్ ఈ రెండు దేశాలమధ్యా కాశ్మీరు లోయలోనో వడ్డాడాని ఆయన అన్నారట

దానిపైన, సైనికమైత్రిగల దేశానికి లోగడ ఏమి మాట ఇచ్చి వున్నప్పటికీ ప్రస్తుత పరిస్థితిలో చైనాను ప్రతిఘటించేందుకు భారతదేశానికి సహాయం చేయకపోతే భారత ప్రజాస్వామ్యమే కూలిపోవటం ఆగ్నేయ ఆసియాలో అమెరికా ప్రయోజనాలకుకూడా హాని కలగటం సంభవమని డాక్టర్ రాధాకృష్ణన్ జవాబు చెప్పారట

అనంతరం అధ్యక్షుడు కెనెడీ పి. టి. ద్వారా ప్రతిధిలో ఇట్లా అన్నారు "మేము స్నేహంగా మాట్లాడుకొన్నాము సమస్యగా సంబంధంవున్న సకల విషయాలూ వచ్చాయి మాకు సంబంధించిన అన్నివిషయాలూ మాట్లాడాము మళ్ళీ రాత్రి (భోజనంవద్ద) రేపు కలుసుకొన్నాము"

ఈ తొలి సమావేశాన తరం అధ్యక్షుడు కెనెడీ తన అతిథివెంట, వైట్ హౌస్ లాబీ గుండా, ఆయన కారుదాకా వెళ్ళి సాగనంపారు.

దరిమిలాను ఈ సంభాషణలగురించి ఒక అధికారి ఇట్లా తెలియజేశారు రాజ్యాధినేతలు ద్దరూ మొదట కొంతసేపు శ్రీ కెనెడీ కచేరీగదిలో ఏకాంతంగా మాట్లాడుకొన్నారు తర్వాత మంత్రిమండలి సమావేశ మందిరానికి వెళ్ళి అక్కడ తమ తమ సహోద్యోగులతో సహకూర్చుని సంభాషణలు సాగించారు అక్కడ అమెరికావర్గంలో ఈ దిగువవారు ఉన్నారు. విదేశాంగమంత్రి డీన్ రస్క్, భారతలో అమెరికా రాయబారి జె. కె. గాల్ బ్రెయిత్, విదేశాంగశాఖలో ఆగ్నేయాసియా వ్యవహారాల సహాయమంత్రి ఫ్రెడ్ టాల్‌బోట్ భారతవర్గంలో ఈ దిగువవారు వున్నారు. విదేశాంగవ్యవహారాల సహాయమంత్రి లక్ష్మీ మీనన్ వాషింగ్టన్‌లో భారతరాయబారి బి. కె. నెహ్రూ, విదేశీ వ్యవహారశాఖలో చారిత్రక విభాగం సంచాలకుడు డాక్టర్ ఎస్ గోపాల్

భారతదేశం వెళ్ళలోతున్నారా అని అడగగా, అది ఇంకా కార్యక్రమంలో లేదని అధ్యక్షుడు కెనెడీ అన్నారు

వైట్ హౌస్‌లో విందు

కెనెడీదంపతులు రాత్రి డాక్టర్ రాధాకృష్ణన్ గౌరవార్థం వైట్ హౌస్‌లో విందు చేశారు ఆ సమయంలో ఆ భవనం భగ్గుమనగాయమానంగా అలంకరించబడింది. భారతీయులలో ప్రముఖ లక్ష్మీ మీనన్, శ్రీ బి. కె. నెహ్రూ, అమెరికన్లలో ఉపాధ్యక్షుడు లిండన్ జాన్సన్, ప్రధాన సచివులలో అమెరికా ప్రతినిధి అడ్లాయ్ స్టీవెన్సన్ వ్రభృతులూ తమ విందుకు విచ్చేశారు

రాధాకృష్ణన్ కెనెడీ ఈ మధ్యాహ్నం మరోసారి కలుసుకోవటం జరిగింది ఆ తర్వాత వారి సంభాషణల వాతావరణాన్ని వివరిస్తూ వ్యవస్థీకృత పకటన ఒకటి వెలువడుతుంది

అపూర్వస్వాగతసత్కారాలు

డాక్టర్ రాధాకృష్ణన్ నిన్న ఉదయం ఇక్కడికి విచ్చేశారు అధ్యక్షుడు కెనెడీ వారికి అపూర్వకమైన సత్కారం చేస్తారు

పౌరుల వ్యక్తిగత స్వేచ్ఛా స్వాతంత్ర్యాల సంరక్షణ అనే సమస్యే ప్రధానం ఇరుదేశాలు గాఢంగా అనుబంధిస్తున్నదని శ్రీ కెనెడీ స్వాగత ప్రసంగంలో ప్రకటించారు

భారతదేశం ప్రపంచంలోకల్లా పెద్ద ప్రజాస్వామిక రాజ్యమనీ ఇటీవలనే అది 20 కోట్లమంది ప్రజలు ఎన్నికలలో పాల్గొనేటట్టు చేసిందనీ, రెండవ ప్రపంచయుద్ధం తర్వాత చిక్కులోపాలలో అది ప్రపంచ కక్షలకి నైతికనాయకత్వం వహించిందనీ శ్రీ కెనెడీ ఆ ప్రసంగంలో ప్రస్తుతించారు

డాక్టర్ రాధాకృష్ణన్ జవాబు ఇస్తూ, అమెరికా భారతదేశాలమధ్య గాఢ సన్నిహిత సమబంధాలు వున్నవని అన్నారు. భారత స్వాతంత్ర్యం పోరాటకాలంలో అమెరికా చిత్రవ మద్దతు, ఆరోజులలోనే అధ్యక్షులు ప్రత్యేక ప్రతినిధులుగా శ్రీ ఫిలిప్స్, శ్రీ జాన్సన్ భారతదేశం వెళ్ళటం, దరిమిలాను లభించిన రాజకీయ స్వాతంత్ర్యాన్ని ఆర్థిక సాంకేతిక పురోగతితో పాటు కలిపి చేయవలసిన ప్రయత్నాలకు ఇస్తూవున్న మద్దతు చేస్తూవున్న సహాయం—వీటన్నిటినీ అయన ప్రస్తావించారు అటుపైన భారతదేశానికి చైనా నవాల్ వచ్చి పడ్డప్పుడు అమెరికా తక్షణం చెన్నైటనే చేసిన సహాయం మరువజాలనిదని అన్నారు.

శ్రీ రాధాకృష్ణన్ పాలియమ్స్ బర్గ్‌నుంచి హెలికాప్టర్‌లో వచ్చారు ఆ హెలికాప్టర్ సరాసరి వైట్ హౌస్ ఆవరణలో దక్షిణపు వైపున దిగింది ఇట్లా ఇతరదేశస్థులతో వచ్చే విమానం అక్కడదిగటం ఇదే మొదటిసారి మామూలుగా ఒక్క అధ్యక్షుడు కెనెడీ ప్రయాణించే హెలికాప్టర్ మాత్రమే అక్కడ దిగటం, అక్కడినుంచి బయలుదేరటం జరుగుతుంటుంది ఇతరదేశస్థులు సాధారణంగా వైట్ హౌస్ మైదానంలో ఎలిప్సీవద్దదిగి అక్కడినుంచి కారులో వైట్ హౌస్‌కు వెడతారు

శ్రీ రాధాకృష్ణన్ వచ్చిన హెలికాప్టర్ అట్లా ఆ ఆవరణలో దిగినప్పుడు వర్షం కురుస్తోంది అధ్యక్షుడు కెనెడీ గొడుగు వేసుకొని హెలికాప్టర్ ఆగిన చోటకు వెళ్ళి స్వాగతం చెప్పారు అక్కడే విదేశాంగమంత్రి రస్క్, సేనాపతివర్గం అధ్యక్షుడు జనరల్ మాక్స్‌వెల్ టేలర్ అయనకు పరిచయం చేశారు

పిమ్మట శ్రీ కెనెడీ తమ అతిథిని వైట్ హౌస్ ఉత్తర ప్రాంగణానికి తీసుకువెళ్ళారు అక్కడ సైనికదళాల గౌరవ వందనం గౌరవ సూచకగా శతఘ్నులు ప్రేల్చటం వగైరా స్వాగతలాంఛనాలు జరిగాయి అటు తర్వాతనే వారు ఉభయులు ప్రసంగించారు అనంతరం శ్రీ కెనెడీ తమ కారులో శ్రీ రాధాకృష్ణన్‌ను, వారికి విర్పాటుచేసిన విడిదికి (బ్లేర్‌హౌస్) తీసుకువెళ్ళారు

ఈ ప్రయాణం వాషింగ్టన్ వీధులలో ఉరేగింపుగా జరగవలసింది కాని వానవల్ల ఆ కార్యక్రమం తారుమారు అయింది

బ్లేర్‌హౌస్‌లో కొంతసేపు ఆగి కారులతరువాత శ్రీ రాధాకృష్ణన్‌కు వాషింగ్టన్‌నగరపు తాళంచెవి బహూకరించబడింది అటు తర్వాత శ్రీ కెనెడీ రాధాకృష్ణన్‌వద్ద సెలవుతీసుకొని వెస్ట్‌వింగ్‌కి వెళ్ళిపోయారు

శ్రీ కెనెడీ స్వాగతప్రసంగంలో డాక్టర్ రాధాకృష్ణన్ తోడికుదుగా, తత్వవేత్తగా ప్రసంగరంగంలో సమస్తమైన ప్రాతమ ప్రసంగించారు 'ఒక గొప్పదేశపు సుప్రసిద్ధ అధ్యక్షుడు' అని ఆయనను పేర్కొన్నారు

భారత్‌కు ఇస్తున్న అప్పులపై వడ్డీతగ్గింపుకు బాన్ నిర్ణయం

పారిస్‌లో జరుగుతున్న ఋణదాతల సమావేశంలో ప్రకటించే అవకాశం

న్యూఢిల్లీ, జూన్ 4:

భారత దేశానికి లభించవలసిన పరపతిమీద వడ్డీరేటు తగ్గించాలని పశ్చిమజర్మనీ నిశ్చయించుకున్నట్లు బాన్ నుంచి విశ్వసనీయంగా తెలుస్తోంది

ప్రస్తుతం పశ్చిమజర్మనీ తాను ఇచ్చిన ఋణాలపై 6½% వడ్డీ వసూలు చేస్తున్నది ఈ వడ్డీ సమారు 3%కు తగ్గవచ్చునని ఇప్పుడు అందుతున్న వార్తలు తెలుపుతున్నాయి

వాణిజ్యేతర ఋణాలపై వడ్డీ ఇంతకంటే కూడా తగ్గవచ్చు పశ్చిమ జర్మనీ ఆర్థిక వ్యవహారశాఖ ఈ కొత్తరేట్లు వివరాలను రూపొందిస్తోంది తమ తుది నిర్ణయాన్ని పారిస్‌లో జరుగనున్న ఋణదాతల సమావేశానికి తెలుపుతుంది

భారతదేశానికి పశ్చిమ జర్మనీ ఈ విధం ఇవ్వనున్న ఋణం తక్కువగా ఉంటుంది కాబట్టి ఈ విషయం అలా చిమ్మన్నారు

వడ్డీ రేటు తగ్గింపువల్ల భారతదేశం తిరిగి చెల్లించవలసిన మొత్తాలు తగ్గుతాయి అంతే కాక ఇప్పుడు చెల్లించే ఋణాలను తిరిగి పెట్టుబడిగా లభించేందుకు పశ్చిమ జర్మనీ చర్యలు తీసుకుంటుంది

ఇలాంటి ప్రతిపాదనే బ్రిటన్ కూడా చేసినట్లు తెలిసింది

ఋణదాతల సమావేశం

భారతదేశానికి ఏ ప్రమాణంలో సహాయం అందజెయ్యాలో పరిశీలించేందుకు భారత ఋణదాతల క్లబ్ సమావేశం నేడు పారిస్‌లో సమావేశ మవుతుంది

ఈ సహాయం అందాలనీ ఎంతకాలంలో ఇంకా తెలియలేదు కాని, శీఘ్రాత్య రాజ్యాలు ఇటీవల పాకిస్తాన్‌కు ఇవ్వజూపిన 45 కోట్ల డాలర్ల కంటే ఎక్కువగా నే ఉండగలదని భారతదేశం ఆశిస్తున్నట్లు తెలుస్తోంది.

రేపటి సమావేశం పారిస్‌లోని ప్రపంచ బ్యాంకు కార్యాలయంలో జరుగుతుంది

దీర్ఘకాలంలోని భారత రాయబారి శ్రీ బి. కె. నెహ్రూ జరుగుతున్న సమావేశ వివరాలు తెలుపుతూ ఇక్కడకు వచ్చారు.

ప్రపంచ ఆహార మహాసభ

రాష్ట్రపతి ప్రభృతుల సమక్షంలో ప్రారంభం

వాషింగ్టన్, జూన్ 4 అమెరికాఅధ్యక్షుడు శ్రీ కెనెడీ అమెరికా పర్యటన కామన్నున్న భారత రాష్ట్రపతి, డా రాధాకృష్ణన్, సమితి ఉన్నత కార్యదర్శి శ్రీ ఉథాంట్ సమక్షంలో నేడు ప్రపంచ ఆహార మహాసభ ప్రారంభమయ్యింది,

ఆహార, వ్యవసాయ సంస్థ ఈ సభను ఏర్పాటు చేసింది.

ప్రపంచంలోని లక్షలాది ఆకలి బాధితులకు ఆహారం సమకూర్చిపెట్టే మార్గాలను సభ అన్వేషిస్తుంది 100 రాజ్యాలకు చెందిన 1000 మంది ప్రతినిధులకు పైగా ఈ సభలో పాల్గొంటున్నారు సభ 15 రోజులు జరుగుతుంది

ఈసభ లక్ష్యాలు (1) ఆకలి బాధితులకు ఆహారం సమకూర్చిపెట్టే సమస్యలపై సరైన సమాచారాన్ని అందజేసుకోవటం (2) ప్రపంచ వ్యాప్తంగా ఈ సమస్యకు పరిష్కరించటానికి ముమ్మరం చేయబోయే ప్రయత్నాలకు దారిచూపించే ప్రయత్నం చేయటం.

లాహోర్‌లో షియా సున్నీ సంఘర్షణ

కాల్పులలో ఇద్దరి మృతి

కర్ఫ్యూ 141 సెక్షన్ అమలు

కొన్ని కీలకప్రాంతాలకు సేనల తరలింపు

లాహోరు జూన్ 4

రెండు ముస్లిం తెగలమధ్య సంఘర్షణ జరగటంతో నిన్న పోలీసులు జోక్యం కల్గించుకుని కాల్పులు జరిపారు ఒక పోలీసు మరణించాడని, 50 మంది గాయపడ్డారని తెలుస్తున్నది లాహోర్ పాతపట్టణంలో నేటిరాత్రి 24 గంటల కర్ఫ్యూను విధించారు 5 గుంపుకన్నా ఎక్కువమంది గుమిగూడరాదని ఆంక్ష విధించారు కొన్ని గడ్డుప్రాంతాలకు సేన తరలివెళ్ళింది

యుద్ధంలో మరణించిన మతప్రవక్త మహ్మద్ మన మనికోసం షియాలు శోకించే వివరిధినాడు ఈ సంఘర్షణలు జరిగాయి

షియాలు పాకిస్థాన్‌లోని ముస్లిం అల్పసంఖ్యాకులు, అత్యధిక సంఖ్యాకులైన సున్నీలకు, షియాలకు గతంలో అనేకసార్లు సంఘర్షణలు జరిగి వందలు మరణించారు నేడి పర్యవసాన లాహోరులో తప్ప అన్నిచోట్లా ప్రశాంతంగా జరిగింది

120 మంది హతం

కరాచీ, జూన్ 4: పశ్చిమ పాకిస్తాన్‌లో ఒక గ్రామంలో నిన్న ముస్లింలలో రెండు తెగల వారికి సంఘర్షణ జరిగి 120 మంది దాకా అందులో హతులైనట్లు పాకిస్తాన్ వార్తాసంస్థ తెలియజేస్తున్నది

వాషింగ్టన్, జూన్ 4 ప్రపంచ ఆహార మన్నన పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకొనకపోతే 1980 నాటికి పూర్వమే కరువులు, కాటకాలు రావచ్చునని ఆహార వ్యవహార సంస్థ సర్వాధికారి డాక్టర్ బి ఆర్ సేన్ అన్నారు

ఆకలి రూపుమాపటమనేది కడుంగడు కష్టమైన కార్యమనీ, ఎన్నో ఆటంకాలు వున్నవనీ, కనుక అందుకు కొన్నితరాలు పట్టవచ్చునని ఆయన అన్నారు

మొహరం పండుగ

—చీబీఆలం ఊరేగింపు

హైదరాబాద్, జూన్ 4: నిన్న ఇక్కడి మొహరం పదవ రోజు వుత్సవాలలో ముస్లిములు, హిందువులు, తిదితిర మతస్థులు అయిదు లక్షల మందికిపైగా పాల్గొన్నారు

వివిధ ప్రాంతాలనుండి పంజాలను తీసుకొనివచ్చి పురాపాపూల్, ఛాదర్‌ఘాట్ వంతెనలవద్ద యూసీ నదిలో నిమజ్జనము చేశారు

నిన్న జరిగిన వేడుకలలోకల్లా ప్రధానమైంది చీబీఆలం ఊరేగింపు వేలాది ముస్లిములు వెంటరాగా మధ్యాహ్నం ఒంటి గంటకు నిమజ్జనమైంది ఊరేగింపు యాకుత్పురానుండి బయలుదేరారు ఇవన గొలుసులు 'చక్‌చక్'లు ఉపయోగించి భక్తులు గుండెలు బాదుకున్నారు చీబీఆలంను పురానిహవేలీలోకి తీసుకొని వెళ్ళారు అక్కడ నైజాం కుటుంబము ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 'ఛటీ'లు కిట్టారు మజ్లిస్‌కూడా జరిగింది

గవర్నర్ శ్రీమతి రాజకుమారి అమృత్ వారికుటుంబీకులు మ. సీరులు కార్యదర్శి భవనాలనుండి రెండుగంటలసేపు ఊరేగింపు వందల్ని చారు మేయరు మతి కుమారి దేవి, కమిషనర్ శ్రీధరరాజ్ డిప్యూటీ గవర్నరుకు స్వాగతము చెప్పారు కార్యదర్శి భవనాలవద్ద గవర్నరు తరఫు ఛటీ ఒకటి బయటపడింది అనేక బృందాలు గుండెలు బాదుకోవడాన్ని గవర్నరు కొంతసేపు చూచారు

చీబీఆలం యూసీనది దాటటానికి 6 గంటలు పట్టింది ఇన్నాంటి ఊరేగింపులు సికింద్రాబాద్‌లోకూడా జరిగాయి వాటిని పోలీసు సిబ్బంది పహారా కలిపారు.

అంటువ్యాధులు విస్తృతముగా వ్యాపించబందోబస్తు జరిగింది అంతా ప్రశాంతముగా సాగిపోయింది.

ప్రతి క్షణమూ విలువైనదే
దృఢ నిశ్చయముతో కృషి చేయి

స్కూల్ ఫైనల్ పరీక్షా ఫలితాలు

హైదరాబాదు జూన్ 4: ఆంధ్ర-వెంకటేశ్వర విశ్వవిద్యాలయప్రాంతాలకు చెందిన స్కూల్ ఫైనల్ పరీక్షాఫలితాలను ప్రభుత్వ విద్యాశాఖ 6-వ తేదీన విడుదల చేస్తున్నది 7-వ తేదీగల ఆంధ్ర పత్రికలో ప్రచురణకాగలవు.



సిగరెట్ కాల్చే మీకు
మా ధన్యవాదాలు

నాణ్యత గలదని స్వదేశీ వస్తువనే అభిమానంతోనూ మీరు మా సిగరెట్ కాల్చడం ప్రారంభించారు ఎంత ఒత్తిడి కలిగినా ఎందరు నిరుత్సాహపరచినా గర్వంతోనూ స్థిర నిశ్చయంతోనూ మా సిగరెట్టునే సదా వాడుతూ వచ్చారు

కృత్రిమ ప్రచారానికి మీరు వశులు కాలేదు మన దేశంలోనే తయారయి విదేశాలవని అపోహ కలిగించే సిగరెట్లు అరిడు పొచ్చు అయినంత మాత్రాన శ్రేష్ఠమైనవి కానక్కర్లేదని మీరు గ్రహించారు అంతే కాదు మన దేశంలోనే నాణ్యమైన సిగరెట్లు ఉత్పత్తి చేయడానికి గల సాధన సంపత్తి— మనుషులు ధనం వస్తు సామగ్రులు మనకు వున్నవని తెలుసుకోగలిగారు ఈ స్వదేశీ సిగరెట్ల మూలంగా మనకు ఎంతో ముఖ్యమైన విదేశ మారకం పొదుపు అవుతుందని కూడా మీరు గ్రహించారు

ఆదర్శప్రాయులైన మీ మీదా నానాటికీ మిమ్ము అనుసరించేవారి మీదా శైశవావస్థలో వున్న స్వదేశీ సిగరెట్ పరిశ్రమ భవిష్యత్తు ఆధారపడుతుంది

మీకు మరింత బాగా సేవ చేసి స్వదేశీ పరిశ్రమాభివృద్ధికి తోడ్పడేటందుకు మేము బద్ధకంకణులమై వున్నాము

Panama 20 CIGARETTES

గోల్డెన్ టుబాకో కంపెనీ ప్రయివేట్ లి. బొంబాయి-56

భారత దేశమందు ఇట్టి పరిశ్రమల్లో గొప్ప జాతీయ సంస్థ

GT 61 TEL

Greens Advtg.

Wanted experienced agents to secure orders for our Calendars 1964 Magnificent designs about 126 Attractive commission. Apply in English
THE GRAPHIC ARTS,
P B No 127 SIVAKASI

కావలెను

అనుభవముగల ట్రెడిల్ మనుష్యులు, కంపోజిటర్లు కావలెను. వేరుగా సంప్రదించండి
అజంత ప్రింటింగు హౌస్,
17, గిడ్డంగి వీధి, మద్రాసు-1

ఎస్. బి. వి. డి. సభా హయ్యర్ సెకండరీ పాఠశాల, పుల్లంపేట,
(కడప జిల్లా)

మా పాఠశాలకు మచారు రు 45 500 విలువకలిగిన భవనములు నిర్మించుటకుగాను "సీల్డు టెండర్లు" ఇందు బాలముగా పిలువబడుచున్నవి. టెండరు ఫారము ఒకటికి ఒక రూపాయవంతున చెల్లించి మా ఆఫీసునుండి పొందవచ్చును. టెండరు ముగింపు తేదీ 20-6-1963

(సం) బి. వి. సుబ్బయ్య
కరస్పాండెంటు

కావలెను

ఎస్ వి హయ్యర్ సెకండరీ స్కూలు, గిద్దలూరు, కర్నూలు జిల్లా

తేది 17-6-63 నుండి గవర్నమెంటు జీతము స్కేలు, డి ఏ లతో ఈ క్రింది ఉద్యోగములకు అర్హులైనవారు కావలెను

1. ఎం ఎస్సి, బి ఇడి. (ఫిజికల్ సైన్సు) లేక బి ఎస్సి, బి ఇడి.-సెకండ్ గ్రేడు సర్టిఫికేటు (టెయిన్డ్—1 ఖాళీ
2 ఎం ఎస్సి, బి ఇడి. (నేచురల్ సైన్సు) లేక బి. ఎస్సి, బి. ఇడి.-సెకండ్ సర్టిఫికేటు (టెయిన్డ్—1 ఖాళీ
3. పోస్టుగ్రాడ్యుయేట్ తెలుగు పండిట్ ఎం ఎ. బి. ఇడి, లేక విద్వాన్-సెకండ్ సర్టిఫికేట్ (టెయిన్డ్ (గ్రేడ్-1)—1 ఖాళీ
4. తెలుగుపండిట్ (గ్రేడ్-II) 2 ఖాళీలు
5 ఫిజికల్ డైరెక్టర్—1 ఖాళీ
6 ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ హయ్యర్ (గ్రేడ్—1 ఖాళీ

తేది 10-6-63 లోగా కరస్పాండెంటు వారికి దరఖాస్తులు పంపి, ఒక కాపీ కర్నూలు డిస్ట్రిక్టు ఎడ్యుకేషనల్ ఆఫీసరువారికి కూడా పంపవలెను. టైపింగ్ కానివారుకూడా దరఖాస్తు చేయవచ్చును

హెడ్ మాస్టర్-ఇన్-ఛార్జి

రంగరాయ మెడికల్ కాలేజి
(కాకినాడ, మెడికల్-ఎడ్యుకేషన్ డైరెక్టరు (రిజిస్ట్రారు) వారిచే ప్రతిపాదింపబడిన సంస్థ)
(ఆంధ్ర యూనివర్సిటీకి అనుబంధము చేయబడినది)

1963-64 విద్యాసంవత్సరానికి రంగరాయ మెడికల్ కాలేజియందలి ఇంటర్ గ్రేడ్ ఎం బి బి ఎస్ కోర్సు, మొదటి మరియు రెండవ కోర్సులో ప్రవేశించుటకై దరఖాస్తులు కోరబడుచున్నవి దరఖాస్తుదారులు ఆంధ్ర యూనివర్సిటీ పి యు సి పరీక్షను ఫిజిక్స్ కెమిస్ట్రీ సబ్జెక్టులతోగాని లేక బయాలజికల్ సబ్జెక్టులతోగాని లేక బయాలజికల్ సబ్జెక్టులతో ఆంధ్రప్రదేశ్ హయ్యర్ సెకండరీ సర్టిఫికేటు పరీక్షగాని, లేక దానికి సమానమైనదిగా ఆంధ్ర యూనివర్సిటీచే గుర్తింపబడిన మరే పరీక్షగాని వెయ్యి యుండవలెను. ఈ పరీక్షలో అన్ని సబ్జెక్టులలో కలిపి 45% కంటే తక్కువ మార్కులు రాని అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేయవలెను పరీక్షల ఫారములో పూర్తిచేసిన దరఖాస్తు ఫారములు ఈ క్రింది పంతకమువారునికి 20-6-63 తేదీనగాని అంతకు ముందుగాని చేరునట్లు పంపవలెను రు 2-50 నమైనలు ఎం ఒ ద్వారా పంపుచూ అభ్యర్థి పూర్తి పేరు, అడ్రసు మరియూ కులమును స్పష్టముగా వ్రాసి పంపవలెనుడల ప్రిన్సిపాల్ దరఖాస్తు ఫారము పంపబడును

వి రామచంద్రరావ్,
ప్రిన్సిపాల్,
రంగరాయ మెడికల్ కాలేజి, కాకినాడ

తిరుమల-తిరుపతి దేవస్థానములు,
తిరుపతి

ట్రాన్సుపోర్టు శాఖ
టెండరు నోటీసు

ఫసలి 1373 నకు అనగా 1-7-1963 నుండి 30-6-1964 తేదీవరకు కావలసిన ఈ క్రింద వివరించిన వాటిని వన్నలయి చేయుటకు 21-6-1963 తేది మ॥ 3 గంటకుగాని అందుకు మందుగాగాని దూస్లికేటు కోటేషనులేవిన టెండర్లు సై ఆఫీసునకు చేరునట్లు పంపగోరబడుచున్నవి (1) బ్రేక్ శైనింగులు (ఫ్రెరోడ్ ఎం ఆర్ నమూనా లేక రోబస్టోస్) (2) బ్యాటరీలు (3) కాటన్ వస్త్ర (4) బ్లూబికేంట్లు (5) స్క్రేర్లు, బ్యూబులు (6) పెయింట్లు (7) రీ రేడింగ్ ఆన్ స్పెర్స్, (8) మోటారు విడిభాగములు అనగా లేలాండ్ కామెట్ 90, టాటా మెర్సిడీస్‌బెంజ్, ఫోర్డు, బెడ్‌ఫోర్డు ఒల్ బెడ్ బెడ్‌ఫోర్డు జి4, ఫోర్డ్ తేజడబ్ల్యు తాడ్లు తేజడబ్ల్యు, ఇంటర్నేషనల్ తేబి5 టి ఎల్ 160, పెర్కిన్సు, మ్యాడిబేకర్, విల్లీస్ జీప్, స్టిమల్ స్టేషన్‌వాగన్, ఫోర్డు స్టేషన్ వాగన్, హాడ్సన్, ఫియట్, అంబాసిడర్, ట్రాక్టర్, ఆక్సివరీస్, మరియు హార్డ్వేర్ సామాగ్రి, వర్క్‌షాపు మిషీనరి, టెండరు వివరములు, షరతులు కావలసినవారు, (ట్రాన్సు) పోర్టు ఇంజనీరు, టి టి దేవస్థానములు, తిరుపతి వారికి వ్రాసిపొందవచ్చును టెండర్లు సైన "విడిభాగముల సప్లయి టెండర్లు" అని వ్రాసి పంపవలెను తేది 21-6-63 సాయి 4 గంటలకు టెండర్లు తెరువబడును

(సం) సీ. అన్నారావు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు

సువర్ణనియంత్రణ విధానం విఫలం

ప్రభుత్వ లక్ష్యాలు ఒనగూడని స్థితి: ఆర్థికశాఖకు పరిస్థితి నివేదన

బొంబాయి, జూన్ 2.

సువర్ణ నియంత్రణలోని ప్రధాన లక్ష్యాలను సాధించే విషయంలో అది విఫలమైనట్లు కనిపించటం, భారతప్రభుత్వంలోని అత్యున్నత వర్గాలవారికి ఆందోళన కలిగిస్తున్నదని తెలియవచ్చింది వారి ఆందోళననుగురించి ఆర్థికశాఖకు యిటీవల తెలియబరచగా, సువర్ణ నియంత్రణను జయప్రదం చేయటం ఎట్లాగా? అని వారు తీవ్రంగా ఆలోచిస్తున్నారు.

సువర్ణ నియంత్రణను ప్రవేశపెట్టినప్పుడు, అది జయప్రదం అవుతుందని ప్రభుత్వం పూర్తిగా విశ్వసించి ఉండలేదు అతరువాత పరిణామాలు అప్పట్లో వారికిగల నమ్మకాలకంటె భయాలనే ధృవపరచాయి.

కంట్రోలువల్ల బంగారం ధరలు ఎక్కువగా గాని లేక శాశ్వతంగాగాని డిపోటాటికి యింత వరకు ఎలాంటి ప్రోత్సాహంగూడా లభించలేదు బంగారాన్ని దాచిపెట్టుకున్నవారిలో కొద్దిమంది మాత్రమే ఆ నిధులను ప్రకటించారు. దొంగవ్యాపారం విలిచిపోయిందనటానికి లభించిన సాక్ష్యాధారాలు యింకా అసమగ్రంగానే ఉన్నాయి 14 వన్నె బంగారం వగైరా యాభారీ పెద్దపెద్ద పట్టాలు కొద్ది నాటిల్లోనే పరిమితమై ఉండి నిరుద్యోగులైన వర్తకులకు కల్గించదలచిన సత్వర పునరావాస పథకాలూ యింకా మచూరం లోనే ఉన్నాయి.

కష్టమ్సు ఇద్యోగుల వద్దగల ప్రత్యక్ష సాక్ష్యాన్నిబట్టి విదేశాల్లోని స్వేచ్ఛా విపణుల్లో రూపాయి విలువను బట్టి బంగారు దొంగవ్యాపారం బాగా పెరిగిపోయినట్టు కనిపించింది. దొంగబంగారాన్ని బజారులో బాహాటంగా అమ్మటానికి పిల్లేకుండా చేయటంవల్ల మనగ్గల నియంత్రణ, యీ దొంక వ్యాపారమార్గాన్ని బంధించివేసింది అది లగాయతు దొంగ వ్యాపారులు, బంగారపు నిధులకి వేలే యితర మార్గాలగుండా ప్రవేశించటం ఆశ్చర్యకరమైన విషయం ఇది ఏమైనప్పటికి బంగారాలకోసం గిరాకీని అరికట్టకుండా ఉన్నంతవరకు బంగారపుధర తగ్గదనే విషయాన్ని గుర్తించటం జరిగింది. సైగా బంగారానికిగల గిరాకీని తగ్గించకుండా దొంక వ్యాపారాన్ని అణచివేసినట్లు ధరలపై పత్రికి మరింత అధికంగా ఉంటుంది. ఈ విషయాన్ని రిజర్వుబ్యాంకు గూడా గుర్తించింది. దేశంలో యిదివరకేఉన్న బంగారం (కడ్డీలు, ఆభరణాలు రెండూ) నిరాటంకంగా మార్కెట్‌లోకి వచ్చేటట్లయితే ఈ పత్రికి తగ్గుతుంది. అయితే సువర్ణ నియంత్రణ ఉత్తరువులకింద ఆ బంగారం అట్లా వచ్చేందుకు పొసగకూడదు

బంగారాన్ని దాచిపెట్టుకున్నవారిలో కొద్దిమందిమాత్రమేతమబులియన్(బంగారుముద్ద) నిలవలను ప్రకటించారని అట్లా ప్రకటించిన కొద్దిమంది తమవద్దవున్న మొత్తంలోగా రంలో కొంతభాగాన్నిమాత్రం ప్రకటించారని అందరూ అనుకుంటున్నదే ముత్తబంగారాన్ని దాచిపెట్టుకునేవారు తమ ఒక్కరికేకాకుండా ఒకటి రెండుతరాలవరకు తమవంతజాతానికి దాచిపెట్టి ఉంచుతారు వారికి యింకో విశ్వాసం గూడా ఉండి ఉంటుంది బంగారం తరతరాలవరకు నిలిచి ఉండేదనీ, సువర్ణ నియంత్రణ ఆ విధంగా ఉండక పోవచ్చునని వారివాదం కాబట్టి. దమ్మిడీ ఖర్చులేకుండా దాచిన దాచిపెట్టుకోవచ్చు (ప్రజలు బంగారాన్ని దాచిపెట్టుకుండా మాడటానికిపోటీసులను నియోగించటం సాధ్యమైనవని. ఇంతకుముందుకనీసం కొద్ది మొత్తాల్లోనైనా మార్కెట్‌లోకి వస్తూ ఉండే బంగారం యిప్పుడు బొత్తిగా అవుపూపట్టి పోయింది ప్రజలు తమ ఆభరణాలనుకూడా బహిరంగంగా దుకాణదారులకు చూపించటం లేదు తమవద్దఉన్న 22 వన్నె బంగారాన్ని అట్లా నిలిపి ఉంచుకోవటమే వారి అభిమతం

దీనిఫలితంగా తమవద్ద ఉన్న బంగారాన్ని వగలను తాము కోరినరూపంలో మార్చి చేయించుకోటానికి వర్తకారులను యిల్లకు పిలిపించే పద్ధతి యిప్పుడు బాగా పెరిగిపోయింది దీ వల్ల నిజాయితీగా తమ వృత్తిని కొనసాగించదలచే వర్తకారులు దెబ్బతిన్నారు అనిపితిపరులు బాగు పడుతున్నారు

సువర్ణ నియంత్రణవల్ల జీవనోపాధి కోల్పోయిన వర్తకారులకు పునరావాస పథకాలు కల్పించవలసిన బాధ్యత మన్నాగా రాష్ట్రాల నెత్తివుడ్డది వాటి రాష్ట్రాలు, సమస్యను కేంద్రం తెచ్చిపెట్టిన కొత్త "తలనొప్పిగా" భావిస్తున్నాయి. ఇదిలేకుండానే అని కావలసినన్ని వ్యవహారాలతో సతమతమవుతున్నాయి.

వర్తకారులు యిటీవల ప్రధానమంత్రి గృహం ముందుచేసిన తమ్ము జరిపిన ప్రదర్శనలు ఆయన సమస్యమీద గట్టి ముద్రవేసినట్లు కనిపిస్తుంది.

మగలు తదితర వస్తువులు తయారుచేసే వారికిమ్మే బంగారాన్ని తొమ్మిది వన్నెకు తగ్గించాలని అర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ మాటిమాటికి ఉన్నారు అలాంటప్పుడు నిరర్థపరిమితులకింద బహుమతులిచ్చి అధికార పూర్వకమైన వర్తకసంఘాలతో దీనికి అంకురార్పణ చేయవచ్చు. కాని ఉన్నతవర్గాల వారు దీనికి సమ్ముఖంగా లేనట్లు తెలుస్తున్నది.

మార్కెట్‌ధరలు

హైదరాబాదు

హైదరాబాదు, జూన్ 4

(కిలోగ్రాము సీతయ్యగుప్త, ఉస్మాన్ కంటే హైదరాబాదు

వరంగల్ మార్కెట్	
1 వన్నబియ్యం	75/80
2 దొడ్డుబియ్యం	63/75
3 అమ్కుర్తుబియ్యం	49/53
4. సంబరు 19 బియ్యం	52/55
11 తెల్ల జొన్నలు	52/56
12 దాస్తి జొన్నలు	42/47 00
13 పచ్చ జొన్నలు	28/36 00
14. మక్కలు	34 50/36
15 కందులు	148/150
16. ఎర్ర కందులు	63 50/68 50
17 పెసలు	52/62
18 మినుములు	45/48
19 ఉలవలు	66/73
20 శనగలు	34 00
21 ఉలవలు	46/47
22 బెల్లము	30 50/31 00
23 మిరప	86/95
24 వింతవండు	260/285
25 ఉల్లిగడ్డ	52/75
26 గోధుమలు	14/19 25
29 కుసుమలు	54/65
30 నువ్వులు	46/48 50
31 ఇలాతి పలుకు చిన్నవి	90/110
32 ఇలాతి పప్పు పెద్దది	75/79
33 ఆముదాలు	109/110
34 పత్తి గింజలు	55 00
35 నూనె	35 50/38 50
36 పెద్ద కందిపప్పు	17 75
37 చిన్న కందిపప్పు	85/88
38 పెసరపప్పు	75/82
39 శనగ పప్పు	96/102
40 పిర శనగ పప్పు	65/68
41 మినపప్పు	54/55 50
42 బంక పప్పు	64/70
43 ధనియాలు	46/47
44. ఇలాతికాయలు	72/75
	66 50

వెండి మార్కెట్

హైదరాబాదు, జూన్ 4: సముద్రాలు ధాన్యములుగారి కల్లదుక్కు వెండి బంగారం వర్తకులు, సిద్ధిగూడాండ్ బజార్, హైదరాబాదు, ఫోన్ నంబరు 43080

1 వెండి 1 కిలోగ్రాము రు.	223 00
2 , 10 గ్రాములు రు	2 28

మద్రాస్ మార్కెట్

వెండి ధరలు

మద్రాసు, జూన్ 4

వెండి 1 కిలోగ్రాం రు	230 00
వెండి (విల్లధరలు) 10 గ్రా రు	2 35

పేరుశెనగ నూనె

మద్రాసు గిడ్డంగివద్ద విల్లరగా (100 కిలోగ్రాములు) రెడి రు 173/174

ఆముదం

(100 కిలోగ్రాం)

తిరువణ్ణామలై రు	147 00

పేరుశనగకాయలు

(మేలురకం సంట 80 కిలోగ్రాం)

బోల్డు	73—00
సుపీరియర్	76—00
ఎంగాలపు సంట	71—50

కొబ్బరినూనె

(16 5 కిలోగ్రాం)

క్వీన్ యం. యస్ రు	48—50
ఆర్‌వో రు	47—50
రాజ రు	47—50

న్యూయార్క్ ప్రత్తిమార్కెట్

న్యూయార్కు, జూన్ 3 అక్టోబరు వాయిదాధరలు నేడు ఇలా వున్నవి:

ప్రారంభం ధర	32 35
ముగింపు ధర	32 48

భారతప్రభుత్వం నిర్బంధంలో వుంచిన చైనా పౌరులను హీనంగా చూస్తున్నారని పెకింగ్ రేడియో ఆరోపించింది కాని రాజస్థాన్‌లోని దియోలీ శిబిరంలో వున్న చైనీయులు ఉమ్మడి పాకశాలనుంచి ఎన్నడికి కావలసిన వంటకాలను వారు తీసుకొనడం చూపుతున్న ఈ ఫోటోనుబట్టి ఈ ఆరోపణ ఎంత అసత్యమో వ్యక్తమౌతున్నది

భద్రాచలం జట్టుకు ట్రాఫీ

మాదిరెడ్డి సుబ్బారావ్ మెమోరియల్ బాడ్మింటన్ టూర్నమెంట్

భద్రాచలం, జూన్ 3 ఇక్కడ జరిపిన మాదిరెడ్డి సుబ్బారావు మెమోరియల్ బాడ్మింటన్ టూర్నమెంటులో భద్రాచలం స్పోర్ట్సు జట్టు 29-23, 29-22, 29-10 స్కోరుతో పశ్చిమగోదావరిజిల్లా మాధవరం (ఫ్రెండ్స్ యూనియన్ జట్టును ఓడించి ట్రఫీ గెల్చుకున్నది

భద్రాచలం జట్టు: డి వి రెడ్డి, కె మురళి, మాకరాజు, పి. పాటి, జి సత్యనారాయణ

డబుల్స్‌లో డి. వి రెడ్డి, మాకరాజు (కొత్త సూపర్), హనుమంతరావు, వారాసుబరావు (మాధవరం) జంటను 23-29, 29-24, 29-24 స్కోరుతో ఓడించారు

డి వి రెడ్డి ఉత్తమ ఆటగాడుగా నిర్ణయింపబడ్డారు

శ్రీ శేషయ్య అధ్యక్షతన నిర్వహించిన సభలో విజేతలకు, శ్రీమతి శేషరావు కప్పులు బహూకరించారు (స్వ వి)

జపాన్‌కు ప్రథమ స్వర్ణ పతకం

ఆసియా సైకిల్ పోటీలు

క్వాలాలంపూర్, జూన్ 3 ఈ ఉదయం యిక్కడ జరిగిన ఆసియా సైక్లింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలో జపాన్ సుమారు ఎనిమిది కిలోమీటర్ల దూరాన్ని 39 నిముషాల 18 5 సెకండ్లలో ముగించి తొలిబంగారు పతకాన్ని గెల్చుకున్నది 40 నిముషాల 22 8 సెకండ్లలో ఇరాన్‌జట్టు ద్వితీయ బహుమతి సాధించింది

మాంచెస్టర్ టెన్నిస్ పోటీలో కిమ్‌జిత్ లాల్ విజయం

మాంచెస్టర్, జూన్ 4: నిన్న ఇక్కడ జరిగిన ఉత్తరాది జాన్ టెన్నిస్ టోర్నమెంట్ పురుషుల సింగిల్సులో భారత ఆటగాడు ప్రేమ్‌జిత్ లాల్ మొదటి పరువు పోటీని మహాయాసంగా గెల్చుకున్నారు లాల్ జి కె బిల్బెట్ అనే చెకోస్లోవేకియా ఆటగాణ్ణి 6-3, 6-1 గేములతో ఓడించారు

దిగువ పడినవారు టూర్నమెంట్ కార్యదర్శి శ్రీ పి. లక్ష్మణ్ వందనసమర్పణ చేశారు (స్వ వి)

రాజంపేట టెన్నిస్ టోర్నమెంట్

గోపాలకృష్ణ, హఫీజ్‌ల గెలుపు

రాజంపేట, జూన్ 3 తు 26 నుంచి 31 వరకు యిక్కడ జరిగిన టెన్నిస్ టోర్నమెంటులో ఎం ఎ గోపాలకృష్ణ హఫీజ్‌లు, నాగిరెడ్డి మబహూబ్ పి హెచ్ లను ఓడించారు

సింగిల్స్ పోటీలో జి దర్శియు కోశీ, హఫీజ్ పై విజయం సాధించారు నటార్, పి వెంకటరెడ్డి, మద్దులేటి రెడ్డిగార్లకు కన్‌సోలేషన్ బహుమతులు లభించాయి

హజూర్ శిరస్తదారు శ్రీ యం మబ్బు రామయ్య వెండికప్పులు బహూకరించారు ప్రత్యేకబహుమతిని, హఫీజ్ కు కౌన్‌టెన్ పెన్ లభించింది

బహుమతి ప్రదానోత్సవానికి జిల్లాకలెక్టర్ శ్రీ ఎం వి. గోపాలకృష్ణ అధ్యక్షత వహించగా సహకారశాఖ అధ్యక్షుడు డా ఫిరోజ్ బేగం, నిజేనిలకు బహుమతులు పంచిపెట్టారు

శ్రీ జి శ్రీరాములు నాయుడు కమిటీ వివిధ

ఆహారమండలంస్థానే కొత్త ఏర్పాటు: ఒరిస్సా సూచన

ప్రధానితో మంతనాలకు ముఖ్యమంత్రి శ్రీ పట్నాయక్ ఢిల్లీ ప్రయాణం

భువనేశ్వర్, జూన్ 3 ఒరిస్సాను, పశ్చిమ బెంగాల్‌తో జతపరచి ఏర్పాటు చేసిన ఆహారమండలం స్థానే తామే మిగులు ధాన్యం నేకరించి బెంగాల్‌కు పంపే ఏర్పాటుజరగాలని రాష్ట్ర విభుత్వం భావిస్తోందని అభిజ్ఞవర్గాలద్వారా తెలుస్తున్నది

రాష్ట్రీ ఆహారవిధానానికి సంబంధించి తీసుకొనదగు దీర్ఘకాలికచర్యలను పరిశీలించవలసిందని కోరుతూ ముఖ్యమంత్రి శ్రీ బిజూ నంద పట్నాయక్, ప్రతిపక్ష నాయకుడు శ్రీ యస్ ఎన్ సింగ్‌దేవ్, ప్రజాసోషలిస్టు నాయకుడు శ్రీ ప్రసన్నకుమార్ దాస్ కమ్యూనిస్టు నాయకుడు శ్రీ గంగాధర్ సైక్లేగారులకు ప్రధాన ఒక లేఖను పురస్కరించుకుని మంత్రి వర్గానికి సన్నిహితులైనవారు, ఈ వ్యాఖ్యానం చేశారు

రాష్ట్రీ ఆహారవిధానాన్నిగూర్చి ప్రధాని శ్రీ నెహ్రూతో చర్చించడానికి శ్రీ పట్నాయక్ ఈ 5 న లేదిన న్యూఢిల్లీకి బయలుదేరి వెడుతున్నారు

1959 లో ఒరిస్సా పరవరాలశాఖ అభిప్రాయానికి విరుద్ధంగా ఆహార మండలం ఏర్పాటైందనీ, మిశ్రమ మంత్రివర్గం ముఖ్యమంత్రికంటే ఇప్పటి ముఖ్యమంత్రి బలవంతులు కాబట్టి మార్పులేగలరనీ మంత్రివర్గానికి సన్నిహితులైనవారు భావిస్తున్నారు

ప్రస్తుతం రాష్ట్రంలో ఏర్పడిన ఆహార పరిస్థితి దృష్ట్యా ఒరిస్సా ప్రభుత్వం ధాన్యం, బియ్యం ఎగుమతులను పూర్తిగా నిలిపివేసిందంటూ వచ్చినవార్త ధృవపడలేదు ఇంత వరకూ అలాంటి ప్రకటన వెలువడలేదు

శ్రీ పట్నాయక్ పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రితో గా, ప్రధానమంత్రితోనూ మంతనాలు జరిపితేగాని అలాంటిచర్య తీసుకునేటి లేదని అధికారులు అంటున్నారు వాగ్దాన కొరతవంటి చిక్కులుకూలంగానే ప్రస్తుతం ఎగుమతులు తగి పోయి ఉండవచ్చునని కూడా వీరు తెల్పుతున్నారు

ఎగుమతులు తగి నందువల్ల నైతేనేమి, ధాన్యసేకరణను 1% కు తగ్గించిందువల్ల నైతేనేమి ఇప్పుడు మార్కెట్‌లో ధరలు తగ్గాయి (స్వ వి)

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1.50; సా॥ 7;
ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8; మ॥ 1.30 సా॥ 6 రా॥ 9]

గురువారం, జూన్ 6

హైదరాబాద్ (ఎ)

(405 4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్ కార్యక్రమ వివరణ 6-45 భక్తిరంజని (విజయవాడనుండి రిలే) 6-55 సూక్తి ముక్తావళి 7-15 వచ్చాంతం 7-20 హిందూస్థానీ సంగీత శిక్షణ 7-30 ఎ ఎ సిద్ధిక్ గీతావళి 7-45 లాల్‌గుడి జి జయరామన్, శ్రీమతి పద్మి లిన్ యుగళం 8-15 విజయవాడ వలె 9-00 ప్రసార సమాప్తి

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం ప్రసంగం 1-00 స్త్రీలకు, కార్యం 1-30 లలితసంగీత 1-40 హిం వా 2-00 బి వలె 2-10 ఉ వా 2-20 బి వలె 2-30 ప్రసార సమాప్తి

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు కార్యక్రమ వివరణ 6-05 ప్రా వా 6-20 బహుముఖ్ ఉర్దూలో కరణ కార్యక్రమం 7-15 మరాటీ శ్రోతలకు 7-30 బి వలె 7-45 రాగం, తానం, పల్లవి (మద్రాస్‌నుండి రిలే) 8-30 (ఢిల్లీనుండి రిలే) 8-40 విరామ సంగీతం 8-45 యశోదాబాయ్ అయారీ 8-55 నేటి ముఖ్యాంశాలు 9-15 ఉ వా 9-30 అఖిలభారతయువకకార్యక్రమం 10-0 యశోదాబాయ్: కరూల్ 10 35 వాతావరణమూచన, జవగణమన, ప్రసార సమాప్తి

హైదరాబాద్ (బి)

89 42 మీటర్లు)

ఉ॥ 6-30 బి వలె 7-45 ప్రసార సమాప్తి

(49 02 మీటర్లు)

8-00 ఎ వలె 9-00 ప్రసారసమాప్తి

(42 02 మీటర్లు)

మ॥ 12-30 ఎ వలె 1-00 పి చెల్లప్ప 1-30 ఎ వలె 2-00 వాతావరణ సూచన పి చెల్లప్ప 2-30 ప్రసార సమాప్తి

(60 12 మీటర్లు)

సా॥ 6-00 ఎ వలె 6-20 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 ప్రణాళిక అత్యవసర పరిస్థితి ప్రసంగం 7-40 విరామ సంగీతం 7-45 ఎ వలె 9-15 భారతదేశం చైనాభూతం 9-30 ఎ వలె 10-35 ప్రసార సమాప్తి వాతావరణ సూచన, జవగణమన

విజయవాడ

(357 1 మీటర్లు)

ఉ॥ 6-30 సుభోదయం 6-35 ప్రసార విశేషాలు 6-45 భక్తిరంజని కాకి కృష్ణాచార్య బదరీ నారాయణ సుప్రభాతం వోలేటి వెంకటేశ్వర్లు 6-55 సూక్తి ముక్తావళి 7-15 నేటి విశేషం 7-20 చతురంగం కదంబ కార్యక్రమం 7-30 పాకాల సావిత్రిదేవి 8-15 దేశభక్తి గేయాలు 8-30 పాలేటి పి రాజగోపాల్ వేణువు 9-00 ప్రసార సమాప్తి

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం (హైదరాబాద్‌నుండి రిలే) 1-00 పాకాల సావిత్రిదేవి 1-30 భారతదేశం చైనా భూతం రూపకం 1-40 హిం వా 2-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 సాం వా 6-20 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 ప్రసంగం (హైదరాబాద్‌నుండి రిలే) 7-45 రాగం, తానం, పల్లవి (మద్రాస్‌నుండి రిలే) 8-30 దేవీయా వార్తలు (ఢిల్లీనుండి రిలే) 8-40 లలిత సంగీతం 8-55 నేటి ముఖ్యాంశములు 9-15 భారతదేశం-చైనా భూతము 9-30 అఖిలభారత రూపక కార్యక్రమం 10-00 సంగీత రూపకములుండి పాటలు 10-15 నవరసవ కె ఎస్ సౌందర్యవలి కృతులు 10-35 వాతావరణ సూచన జవగణమన ప్రసార సమాప్తి

మద్రాస్ (ఎ)

(416 7 మీటర్లు)

ఉ॥ 6-45 మంగళగానం 6-50 తుది స్పీడలగోల్ 7-00 ఆరుగో వాక్కు మత గ్రంథపఠనం 7-05 వాద్య సంగీతం 7-10 నేటి కార్యక్రమ వివరణ 7-15 త వా 7-30 శెయిది తురిప్పిగల్ 7-35 పి నరోజ ఏ లలిత 8-00 మధురగీతం 8-15 ప్రసార సమాప్తి

మ॥ 1-00 మహిళామండలి స్త్రీల కార్యక్రమము 1-30 గ్రామంజరి 1-40 హిం వా 1-50 వాతావరణ సూచన గీతమంజరి 2-00 త వా 2-10 ప్రసార సమాప్తి

సా॥ 5-30 ఎస్ కె. దొరైస్వామిపిళ్ళై వాద్యం 6-05 ప్రాంతీయ శెయిదిగల్ 6-20 గ్రామస్థులకు (తమిళము) 7-00 శెయిదివిళక్కం 7-15 త వా 7-30 నావోలిమ్రం 7-45 పాడి పడుకోం 7-50 కాప్పుకట్టి పఠనం 8-10 గీత మంజరి 8-30 రేడియో వార్తాచిత్రం 8-40 వాద్య సంగీతం 8-45 అంగ్ల కార్యక్రమం 9 00 టి కె రంగనాథన్ 9-30 అఖిలభారత రూపక కార్యక్రమము (తిరుచ్చి నుండి రిలే) 10-00 సంగీతాస్వాదన 10-30 ప్రసార సమాప్తి, జవగణమన

మద్రాస్ (బి)

(211 3, 60 98 మీ)

ఉ॥ 6-45 మద్రాస్ ఎ వలె 7-15 సంగీతమంజరి 7-30 ఎ వలె 8-15 ప్రసార సమాప్తి

(211 3, 41 90 మీ.)

మ॥ 12-00 కార్మికుల కార్యక్రమం 12-30 ప్రసార సమాప్తి 1-00 కదంబం 1-40 గీతమంజరి 2-00 మధురగీతం 2-10 ప్రసార సమాప్తి

(211 3, 60 98 మీ.)

సా॥ 5-30 పాశ్చాత్య సంగీతం 6-05 ఎ వలె 6-20 వాతావరణ సూచన వాణిజ్య వార్తలు (ఆంగ్లం) 6-30 కార్యక్రమ వివరణ (తమిళం) 6-35 కె ఆర్ శ్రీ 7-15 ఆల్బరిసెట్: విలయవిద్వాంసుడు 7-30 టి కె రంగనాథన్ 7-45 రాగం తానం, పల్లవి టి ఎస్ కృష్ణన్: వయలిన్ 8-30 శ్రోతలుకోరినపాటలు 8-55 నేటిముఖ్యాంశాలు 9-15 భారతదేశం చైనా భూతం 9-30 అఖిలభారత రూపక కార్యక్రమం (తెలుగు) 10-00 ఎ వలె 10-35 జవగణమన ప్రసార సమాప్తి,

ఏలూరులో సాంకేతిక విద్యాసంస్థ ఆవశ్యకత

ప్రజాసహకారానికి జిల్లాపరిషత్తు అధ్యక్షుడు శ్రీ అల్లూరి బాపినీడు విజ్ఞప్తి

క్షయ చికిత్సాలయానికి శంకుస్థాపన

(స్వకీయ విలేఖరి)

ఏలూరు, జూన్ 2.

ఏలూరు హెడ్ క్వార్టర్సు ఆస్పత్రి ఆవరణలో పశ్చిమ గోదావరిజిల్లా క్షయవ్యాధి నివారణసంఘంవారిచేనిర్మింపబడనున్న 20పడకల క్షయ చికిత్సాలయానికి జిల్లా కలెక్టరు శ్రీ జి ఆర్ నాయర్ నిన్న శంకుస్థాపన చేశారు.

ఆ సందర్భంలో శ్రీ అల్లూరి బాపినీడు (జిల్లా పరిషత్ అధ్యక్షులు) గారి అధ్యక్షతను జరిగిన సభలో (వెల గిమ్మా శ్రీ నాయర్, క్షయరోగ నివారణసంఘంవారి కృషిని ప్రశంసించారు ఈ 20 పడకల వార్డుకాక, జిల్లా వెల్ ఫేర్‌ఫండ్ కమిటీవారిచే ముక్కడన మరో 60 పడకల వార్డుకూడా త్వరలో నిర్మింపబడనున్న దన్నారు. ఇవ టి ఆస్పత్రి, అనేక జిల్లా ఆస్పత్రులకన్న చాలా మంచిస్థితిలో ఉన్నదనీ అట్టి దానికి రెండువార్డులూ, దానిని సంపూర్ణమైన దానిగా చేయగలవనీఅన్నారు

శ్రీ అల్లూరి బాపినీడుగారు ప్రసంగిస్తూ ఈ రెండువార్డుల నిర్మాణంలో, పశ్చిమ గోదావరి క్షయరోగుల అవసరం చాలవరకు తీరగలున్నారు ఈ జిల్లాలో సాధారణవిద్యకు కళాశాలలున్నాయి కాని, సాంకేతిక విద్య నేర్చే పాలిటెక్నిక్‌గాని, టెక్నికల్ కళాశాలగాని లేదనీ, అట్టి సంస్థ అవసరము చాలాఉన్నదనీఅన్నారు ఏలూరులో గాంధీ జాతీయ విద్యాలయానికి 3 లక్షలవరకూ ఆస్తిఉన్నది ఆ మొత్తమునకు తోడు ప్రభుత్వంనుండి మరో 6,7 లక్షలు (గ్రాంటు సంపాదించి, ఒక సాంకేతిక విద్య

లావోస్ శాంతి చర్చలు

ఉభయుల ఆమోదం

వియంటియేన్, జూన్ 3 లావోస్‌లో పోరాటం జరుగుతున్న తటస్థ పథకాలావోపక్షాలు జార్స్ సైదా నంలో శాంతిచర్చలు జరపటానికి సూత్రప్రాయంగా అంగీకరించాయి

వచ్చేనెలలో ప్రతిపాదించిన సరిహద్దులు ఖరారుచేసేందుకు వీలుగా ఉంటుంది

తటస్థ త్రిపక్ష రక్షా రాయబారుల జార్స్ మైదానంలో ఖటేల కమ్యూనిస్టేతర, తటస్థవాదం వారికి ప్రారంభమైన పోరు తుదముట్టి ఒకటిన్నరకి నేడు వచ్చేనెలలో పథం కోసి శాంతిచర్చలకు వెళ్ళామంటున్నారు

శ్రీ సువన్నవాంగ్ జార్స్ మైదానంలో సమావేశం కావాలని ప్రతిపాదించారని పెక్కు సరిహద్దులకూడా ప్రతిపాదించారని లావోస్ ప్రధాని శ్రీ సువన్నభూమా నేడు వెల్లడి చేశారు

రాజభవన్ వార్తలు

హైదరాబాద్, జూన్ 3 గవర్నరు శ్రీమతి రాజకుమారి శ్రీ వరాహ మునివేలు కార్పొరేషన్ భవనమండి ముఖ్యారం ఊరేగింపును సందర్శించారు

క్రైస్తవమత పీఠాధిపతి 23-వజాన్ అస్తమయం

మానవసేవా, భగవత్‌సేవా చేసి తరించిన మహనీయుడని పెద్దల ప్రశంసలు

వాటికన్ సిటీ, జూన్ 4 క్రైస్తవ కేథలిక్ మత పీఠాధిపతి 23 వ జాన్ గత సాయంత్రం గతించారు వారికి 81 ఏండ్లు

ఏడాది పైచిలుకుమంచి అయిన ఉదర వ్యాధితో బాధపడుతూ వచ్చారు చివరి వారాలు రోజులూ మృత్యువుతో పోరాడారు కడకు గ్రీనిచ్ కాలమానం ప్రకారం సాయంకాలం 6-49 కి కన్ను మూశారు,

ఈ పీఠాధిపత్యం నొందినవారిలో అయిన 263-వ నాటి వారుగు సంవత్సరాల నిడుమాపాల అరుదోజాలు అయిన పీఠాధిపతిగా వున్నారు గురువారం సాయంత్రం 5 గంటలకు పొయింటిఫీక్స్ లాటినాకో అయిన కళేబరాన్ని తీసివేస్తారు

'ప్రజల పోప్' అని పేరుపొందిన ఆయన అసలు పేరు ఆంజెలో గైసెప్పే రొంకాల్లి, ఒక సాధారణ రైతుకుటుంబంలో జన్మించారు తోడబుట్టినవారిలో తొమ్మిదుగురు వున్నారు

ఆయన మత ప్రచారానికి జీవితం అంకితం చేస్తారనేది చిన్నప్పుడే పొలగట్టిండంట మొదట ప్రపంచయుద్ధంలో ఆయన వైద్యదళంలో పార్టిజాన్ వాస్టేన్ హోదాలో పనిచేశారు అటుపైన పోప్ ప్రతినిధిగా అనేకచోట్ల పనిచేసి, 1958 అక్టోబరు 28-వ తారీఖున పోప్‌గా ఎన్నికైనారు అటుతర్వాత వారంరోజులకు ఆ పదవిని వహించారు

ఆయన వయస్సును దృష్టిలో పెట్టుకొని చాలామంది ఇది 'తాత్కాలిక ఏర్పాటు' అనుకున్నారు. కాని ఈ కొద్ది కాలంలోనే ఆయన చిన్నచిన్నమైన కార్యాలు కొన్నిసేసి, పెద్దగా ఆ పదవిలోంచి వ్యాపింపచేస్తున్న ఈ ప్రయాణాన్ని మార్చివేశారు

క్రయిస్తవ మతస్థులలో సమైక్యతా పెంచడానికి, ఈ శతాబ్ది నడిస్థితులను ప్రతిబింబించేటట్లుగా క్రయిస్తవమత పీఠాన్ని పునర్వ్యవస్థీకరించేందుకూ ఆయన కృషిచేశారు పాపిక నాయిల అనుసరణనీ శాంతిని కాపాడవలెనని, ఆయుధ నిర్మాణంలో పోటాపోటీలు ఆపివేయవలెనని ఆయనకోరి, బహిరంగా ప్రకటించి వున్నారు

కమ్యూనిస్టు దేశాలతో సంబంధాలు పెంపొందించుకోవాలని ఆయన ప్రయత్నించారు.

కమ్యూనిజాన్ని సమర్థించనీ కమ్యూనిస్టులను వ్యక్తిగతంగా నిరసించరాదని కాథలిక్కులను ఆయన హెచ్చరించారు.

ఈ యా కారణంవల్ల ఆయన కోటాను కోట్ల క్రయిస్తవేతరుల యొక్క, కాథలిక్కుల కాని క్రయిస్తవులయొక్క ప్రేమ గౌరవం మూటగొన్నారు ఇందుకు పోప్ మరణవార్త తెలియటంతోటే సోవియట్ ప్రధాని క్రుశ్చేవ్ చేసిన ప్రకటన ప్రజల దార్కిన ఆ ప్రకటన ఈ విధంగా వుంది 23 వ జాన్ మరణించి మనిషి శాంతి సంరక్షణకు అయనచేసిన కృషి ఎనలేని ప్రజలకు పొందింది శాంతి కోరేవారి గౌరవదరాలను ఆయనకు సమకూర్చింది, ఆయన మృతికి గాఢమైన సంతాపం వెల్లడిస్తున్నాను

భారత రాష్ట్రపతి రాధాకృష్ణన్, పోప్ పదవ పియస్‌కంటే కృషి చేశారని, ఆరిత్య మానవసేవా, మానవసేవా చేసిన గొప్పవారి అని అన్నారు.

అమెరికా అధ్యక్షుడు కెనెడీ, పోప్ జాన్ మానవసేవకుడి ఒక కొత్త కర్తవ్యాన్ని, ఈ మృత్యు విషయంలో ఒక కొత్త రైతు న్యాయాన్ని ఇచ్చివేయగా రన్నారు

బహిరాజ్య సమితి అధ్యక్షుడు ఆ పుల్ బాన్, ప్రధాన కార్యదర్శి ఉథాంట్, బిటిష్ రాణి ప్రధాని, ప్రెసిడెంట్ టిటో, ఇజ్రాయిల్ ప్రధాని, ప్రెసిడెంట్ బెన్ జ్వీ, రాజ్యాధినేతలూ పోప్ 23 వ జాన్ చిత్రపటం కొనియాడుతూ సంతాప ప్రకటనలు చేశారు

ప్రత్యేక పత్రికా రాయబారులు, పోప్ మృత్యు యాత్రలో పాల్గొనవలసి వచ్చిన అన్నారు ప్రపంచానికి ఇందువల్ల ఎంత దౌర్భాగ్యం పట్టిందో ఇటువంటి శ్రీ క్రిస్టోఫర్ పోప్ ఉద్దేశించి పంపిన సందేశమే మానవ సమాజపు దన్నారు అణ్వాయుధాలను నిషేధించాలని, ఆయన కాలంచేసేవరకు పాటుపడాలనైనా, అధిక శ్రద్ధతో గౌరవించి పాటించుతాయని ఆశిస్తామన్నారు

పరాన్ కోట విమానప్రమాదం: 17 మంది విదేశీయుల మరణం

ప్రయాణంచేస్తున్న 29 మందిలో ఎవ్వరూ బ్రతకని ఘోరం: విచారణకు ఉత్తర్వు

న్యూఢిల్లీ, జూన్ 4 నిన్న మధ్యాహ్నం పరాన్‌కోటకు పడమరగా అయిదుమైళ్ళ దూరంలో కూలిన భారత ఎయిర్ లైన్సు డకోటా విమాన ప్రమాదంలో బ్రతికి బైటపడిన వారొక్కరూ లేరు. 25 మంది ప్రయాణీకులు, సిబ్బంది నలుగురు గురు ఈ ప్రమాదంలో దుర్మరణం పొందారు వారిలో 6 గురు అమెరికన్లు, 6 గురు ఆస్ట్రేలియన్లు, ఒక పోలిష్ కుటుంబంలోని నలుగురు సభ్యులు, ఒక కెనడా స్త్రీ ఉన్నారు మిగతా 12 మంది భారతీయులు వారిలో పైలట్, కెప్టెన్ ఎన్ బి మాథుర్, సహ-సారథి శ్రీ ఎన్ బి అగర్వాలాకూడా ఉన్నారు

మరణించిన వారిఎముకలను ప్రమాద స్థలాలను తీసుకుని వెళ్లటానికి ఐ ఏ ఏ ప్రత్యేక కాపలా నిలిచింది

ప్రమాదంగురించి వివరాలు బయటపడుతుంది అందుకు ఉత్తరులివ్వమని ఐ ఏ ఏ జనరల్ మేనేజరు, శ్రీ మలిక్ న్యూఢిల్లీలోని విమానం అమృతసర్‌నుండి కాశ్మీరుకు వెళ్తూ ప్రమాదానికి లోనయ్యింది

ఈ విషయ సంఘటనగురించి తెలుసుకోవటానికి తమ వారి సంతోషాన్ని ప్రకటించారు ఐ ఏ ఏ ప్రత్యేక విమానం నేటి ఉదయం పరాన్‌కోటకు బయల్దేరింది పరాన్‌కోటనుండి వారు ప్రమాదస్థలాన్ని చేరుకుంటారు

ఈ ప్రత్యేకవిమానంలో భారత, మ్యూరు పిల్లలను పోగొట్టుకున్న పోలిష్ దౌత్య ప్రతినిధి వర్గంలోని శ్రీ డబ్ల్యూ కుపియల్ కూడా ఉన్నారు ఐ ఏ ఏ అధికారులు, ఒకమహిళకూడా విమానంలో ఉన్నారు

అమెరికా దౌత్య ప్రతినిధి వర్గానికి చెందిన మ్యూరు ఉద్యోగులు మరో విమానంమీద వెళ్లారు

మృతులదేహాలు గుర్తు తెలియనంతగా కాలిపోయినందున అందరికీ సమిష్టిగా దహన క్రియలను జరపటానికి ఏర్పాట్లు చేయవలసిందిగా మృతుల బంధువుల, దౌత్య ప్రతినిధి వర్గాలను కోరుతున్నట్టు ఐ ఏ ఏ ప్రతినిధి ఒకరు తెల్పారు అయితే దహన క్రియలగురించి నిర్ణయించుకునే అధికారాన్ని వారి బంధువులకే వదిలివేసే నట్టు వారు చెప్పారు

యని శ్రీ ఇంజనీరు తెల్పారు ప్రమాద కారణమేమిటో తెలియదని దారి మధ్యలో విమానానికి విద్యుత్ చిక్కు విరజిమ్ముతున్నదని వారు తెల్పారు

హైదరాబాదు విదారకమైన విషయమేమిటంటే విమానం కైలట్, సహాపైలట్లతో కలిసి మధ్యాహ్న భోజనం చేయటానికి శ్రీనగర్‌లో వారిభార్యలు వారి రాకకోసం ఎదురుచూస్తూ ఉన్నారు ఇంతలో పిడుగువంటి ఈ వార్త వారు వినవలసివచ్చింది

మరణించిన ఫ్లైట్ కాలియులు ఢిల్లీ పోలిస్ దౌత్య ప్రతినిధి వర్గం తాలుకు ఒకఉద్యోగి శ్రీ కుపియల్ భార్య, ముగ్గురు పిల్లలు, ఐ ఏ ఏ అధికారి ఒకరు వారికి విషాదవార్త తెలపేసి నప్పుడు వారి విషయాన్ని నమ్మలేకపోయారు

మరణించిన అధికారులో శ్రీ జె సి లాహిరీ (అమెరికన్), శ్రీ జి మిట్చెల్ (ఆస్ట్రేలియన్)ల కుటుంబాలవ్వాయి శ్రీ లాహిరీ ఆగ్రాలో ఆర్ కళాశాలో అధ్యక్షునిగా శ్రీ మిట్చెల్ లూకీయా కైస్తవ కళాశాలో అధ్యక్షునిగా ఉన్నట్టు ఐ ఏ ఏ అధికారి దర్యాప్తులో తెలిసింది -

పరాన్ కోటకు ప్రత్యేక విమానం

మృతులబంధువులతో ప్రయాణం

న్యూఢిల్లీ, జూన్ 4 నిన్న విమాన ప్రమాదంలో మరణించినవారి చుట్టాలు, స్ట్రేలియా, కెనడా పోలిస్ దౌత్య ప్రతినిధి వర్గాలలో ఉన్న తోడుగులతో ఐ ఏ ఏ ప్రత్యేక కనిమానం నేటిఉదయం పరాన్‌కోటకు బయల్దేరింది పరాన్‌కోటనుండి వారు ప్రమాదస్థలాన్ని చేరుకుంటారు

విమాన ప్రయాణీకుల పేర్ల కాబితాను ఐ. ఏ. ఏ ప్రకటించింది

వారు (1) ఇ ఎల్ అన్నా, (2) ఆర్ అన్నా (భారతీయులు), (3) బి ఏ లాహిర్, (4) శ్రీమతి లాహిరి, (5) ఎస్ ఇ లాహిర్, (6) పి బి లాహిర్, (7) మాస్టర్ జి బి లాహిర్ (అమెరికన్లు), (8) మాస్టర్ దివాన్ (భారతీయుడు), (9) జి మిట్చెల్, (10) శ్రీమతి ఏ మిట్చెల్ (ఆస్ట్రేలియన్లు), (11) శ్రీమతి జి పాపులోవిచ్ (కెనెడియన్), (12) మిస్ ఎల్ మిట్చెల్, (13) మిస్ జి మిట్చెల్, (14) మిస్ ఎల్ మిట్చెల్ (15) పి జి మిట్చెల్ (ఆస్ట్రేలియన్లు), (16) మిస్ ఎం జగీతియాని (భారతీయుడు), (17) శ్రీమతి కుపియల్, (18) మాస్టర్ పి కుపియల్, (19) మాస్టర్ టి కుపియల్, (20) మాస్టర్ ఎస్ కుపియల్ (పోలిష్) (21) మిస్ పి వార్డ్‌మన్ (అమెరికన్), (22) శ్రీ మహేంద్ర సింగ్ (భారతీయుడు) (23) ఆర్ కపిల్, (24) ఎ కార్, (25) మాస్టర్ కె నా (భారతీయులు)

పేర్కొనబడ్డ పట్టులో కెప్టెన్ ఎన్ బి మాథుర్, (26) కెప్టెన్ వి ఏ అగర్వాల్ (27) శ్రీ ఎ కె సింగ్, (28) శ్రీ రవీంద్ర ఉన్నారు ఐ ఏ ఏ ప్రతినిధి ఒకరు తెల్పారు

శ్రీ జె ఎస్ ఖంజ ఇద్దరు వాయుకులుగా ఒక పంజాబ్ మధ్యందం ప్రయాణ దళాలకి వెళ్ళవచ్చింది విమానం తుపాకి 600 గజాల దూరంవరకు చెదరిపడి ఉన్నాయని పురుషుల జోళ్లు వారిని పోల్చుకోలేనంతగా కాలిపోయా

స్పంగూర్ ప్రాంతం చైనా భూభాగమటు

సైనికుల అతిక్రమణపై భారత్ అధిక్షేపణకు పెకింగ్ తిరస్కృతి

టోక్యో జూన్ 3:

చైనా-భారత సరిహద్దులోని స్పంగూర్ సరోవర ప్రాంతంలో చైనా సైనికులు ప్రవేశించటంపై భారత ప్రభుత్వం తెలిపిన అధిక్షేపణను చైనా నేడు తిరస్కరించింది ఈ అధిక్షేపణను అసంగతమైనదిగా అభివర్ణిస్తూ తనను ప్రశ్నించే అధికారం భారత్‌కు లేదని చైనా ప్రభుత్వం తెలిపింది.

ఆ ప్రాంతంయా పూర్తి ఎప్పుడూ చైనా భూభాగంగానేవుంటూ వచ్చిందని తెలిపి ముందుకు వ్యతిరిక్తంగావున్న మే 11 నాటి భారత ప్రభుత్వ అధిక్షేపణను తిరస్కరించిన్నట్టు పెకింగ్ ఒక ప్రకటనలో పేర్కొన్నది

పైగా చైనా విడుదల చేసిన యుద్ధ క్షేత్రాలను తీసుకొని పోవటానికన్నట్టు భారత రెడ్ క్రాస్ శిబిరాలు, ఆ ప్రాంతంలోకి ప్రవేశించటానికి అనువుగా అక్కడ పరిచిన్నట్టు బడిన ప్రేలుడు పదార్థాలను రోడ్డుమీదవున్న అడ్డంకులను తొలగించటానికి మాత్రమే చైనా సైనికులు అక్కడ ఉన్నారని ఈ ప్రకటన తెలిపింది. క్రిందటి సంవత్సర శీతాకాలం వెలో వ లడక్‌లో స్పంగూర్ సరస్సు ఉంది

ముగ్గురు చైనా పౌరులు సరిహద్దు అతిక్రమించి తమ భూభాగంలో ప్రవేశించారా భారత ప్రభుత్వం తన నిరసనను తెలిపింది

మాస్కోకు షా ఆగమనం

మాస్కో, జూన్ 3: భారత్-రష్యా వ్యాపారంగురించి చర్చలు జరపటానికి భారత విదేశీ వ్యాపారమంత్రి, శ్రీ మనూభాయ్ షా విమానంపై దిగటానికి వేరుకున్నారు.

విమానాశ్రయంలో వారికి రష్యా విదేశీ వ్యాపారమంత్రి, శ్రీ నికొలాయ్ పాటోలిచెవ్, తదితర రష్యన్ అధికారులు స్వాగత మిచ్చారు

శ్రీ షా రష్యాలో వారం రోజులపాటు ఉంటారని దీన్ని వ్యాపార విషయాలను మాత్రమే అధికారులతో రేపు చర్చలను ప్రారంభిస్తారని అనటి భారతీయ వర్గాలద్వారా తెలుస్తున్నది

చెక్ విదేశాంగ మంత్రితో షా చర్చలు

ప్రాగ్, జూన్ 3 భారత విదేశీ వ్యాపార మంత్రి, శ్రీ మనూభాయ్ షా చెక్ విదేశాంగ మంత్రి, శ్రీ వాక్లావ్ డేవిడ్‌తో నేడు చర్చలు జరపేటయ్యారని చెక్ వార్తాసంస్థ పెటికా వెల్లడించింది

శ్రీ షా నిన్న ప్రాగ్‌కు చేరుకున్నారు.

క్యూబాకు కాస్ట్రో ప్రయాణం

మాస్కో, జూన్ 3 క్యూబా ప్రధాని శ్రీ కాస్ట్రో రష్యాలో తమ పర్యటనను ముగించుకొని నేడు స్వదేశానికి వెళ్లారు

'ఫ్లయింగ్ వైట్ హౌస్'

—రాష్ట్రపతికి ప్రత్యేక విమానం

రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ అమెరికాలో పర్యటించటానికి అమెరికా ప్రభుత్వం కేటాయించిన ప్రత్యేక విమానంలో టెలిఫోన్, టెలివిజన్ సౌకర్యాలు ఉన్నవి దీనిని ఫ్లయింగ్ "వైట్ హౌస్" అంటున్నారు ఇటువంటి టెలిఫోన్ సంబంధి

రాష్ట్రపతి విమానంలో ఉండగా ఢిల్లీతో గాని, బొంబాయితోగాని మాట్లాడవలసిన అవసరం ఏర్పడితే అక్కడే టెలిఫోన్‌లో మాట్లాడవచ్చును ప్రపంచంలో ఎక్కడికైనా ఈ టెలిఫోన్‌లో మాట్లాడటానికి వీలున్నది ఈ విమానం శాంతంలో విడుదల్లో ఎత్తున వయస్సున్నప్పుడు కూడా అప్పుడు అమెరికన్ ప్రజలు టెలిజన్‌లో చూస్తున్న కార్యక్రమాలను ఈ విమానంలో దర్శించవచ్చును గత ఆరుగురు కాలంలో ప్రెసిడెంటు కెనెడి ఒహైయో నదిమీదుగా 35,000 అడుగుల ఎత్తున వయస్సున్నా టెలివిజన్‌లో టేస్‌బాల్ ఆట చూచారు

ఈ విమానంలో అమెరికా ప్రెసిడెంటు అధికార చిహ్నం ఉంటుంది అధికార ప్రెసిడెంటు దీనిలో వస్తున్నప్పుడు దీనికి అమెరికన్ విమాన దళం వారు పెట్టిన పేరు 'ఏ ఎఫ్ 1' అమెరికాలో ఒక రోజులోపల మరొకచోటికి దూరప్రయాణం చేసేటప్పుడు భారత రాష్ట్రపతి ఈ విమానంలో వెళ్లుతారు ఇది బోయింగు 707 జెట్ విమానం అమెరికా ప్రెసిడెంటు, అమెరికన్ ఉన్నతాధికారులు, విదేశీ ఉన్నత అతిథులు, కోసమని ఇటువంటివి వాటు విమానాలున్నవి ఇచ్చిన దానాలు ఒకేమార్గంగా ఉంటవి ఈ దగ్గర ప్రయాణాలకు డాక్టర్ రాధాకృష్ణన్ ఉపయోగార్థం 28 విమానాలు ఎప్పుడూ సిద్ధంగా ఉంటవి

బోయింగు 707 విమానం అంతర్జాతీయ ప్రయాణాలు చేసేందుకే కొత్తదేమీకాదు అయితే "ఆకాశంలో వైట్ హౌస్" గా శబ్దే మారిపడుతుంది.

ఉపయోగపడే ఈ విమానంలో ప్రయాణించే వారికి గదులు, సమావేశగదులు, కుర్చీలతో బర్తులు "దివాన్" వరుసలు ఉంటవి ముఖ్య అతిథులు అప్పి పొకర్యాలు చూడటానికి తగిన సిబ్బంది ఉంటుంది.

రాష్ట్రపతి రాధాకృష్ణన్ ఈ విమానం ఎక్కేముందే వారి అవసరాలేమిటో, అవసరాలు తెలుసుకుంటే వారికి ఏయే అమెరికన్ ప్రతినిధులు ఇష్టమో అప్పి సిబ్బంది తెలుసుకుంటారు రాత్రింబవళ్ళు ఆయనకు ఏ సమయానికి ఏ పని కావలసి వచ్చినా సిద్ధంగా ఉంటుంది ప్రెసిడెంటు కెనెడి దీనిలో ఎక్కువప్పుడు, ప్రత్యేక గదికి మట్టుకు, ప్రివ్యూమెంట్లు అవకుండా ఉంచుతారు ఆయనకు పాలు వేడివిగా, నవి నిగానితేలు ఇష్టం చిక్కగా ఉండే సూప్ ఆయనకు నచ్చుతుంది ఒక్కొక్కసారి విదేశ అతిథులు కాలిఫోర్నియా మధ్యం కాకుండా వారి దేశాల పానీయాలే ఇచ్చి ఈ విమానం సిబ్బంది ఆశ్చర్యం కలిగిస్తుంటుంది కావలసిన వారికి వారి స్వదేశీ భోజనాలుకూడా తయారుచేసి పెడతారు ఈ విమానం గోడలకి ప్రపంచంలో అన్నిదేశాల దృశ్యాల చిత్రాలుంటవని సాధారణంగా ప్రెసిడెంటు కెనెడి ఉద్యోగించే విమానం గోడలపైన తాజా మ్యాపర్, మ్యాయార్కు పీడలేవు, ఐఫెల్ గోపురం వి తాజవన్నవి

ఈ బోయింగ్ విమానంలో 57 మందికి స్థానాలున్నవి ఇందులో అయిదు సీట్లు విమానం సిబ్బందికి, అంగరక్షకాధికారులకు ప్రత్యేకించి ఉంటవి ఈ విమానాలు 24 గంటలు అనుక్షణంగా కాపలా కాస్తుంటారు అమెరికా విమాన దళంలో తెలివైన వారితో కూడినదళం ఈ విమానం ప్రయాణం చేసేటప్పుడు దీనిని నిత్య దక్షతను చూస్తుంటుంది ప్రతి ఒక్కరినీ ముందుగా పరీక్షిస్తారు ప్రయాణ భద్రతకు కూడా ఇటువంటి



విమానాలు బారుగా కొంతదూరం వెళ్ళినతర్వాత పైకి ఎగరడం మామూలు. కాని జర్మనీలో తయారైన ఈ బి 101-పి ఎక్స్ 1 అనే జెట్ విమానం బయలుదేరినవెంటనే నిలువుగా పైకిలేచి ఎగిరిపోతుంది. ఆరు ఇంజనులువున్న ఈ విమానాన్ని మూడు కంపెనీలు కలిసి తయారుచేశాయి (యు పి ఐ)

బాపట్లలో ఆర్ట్సు, సైన్సు కళాశాల ప్రారంభం

విశ్వవిద్యాలయసంఘం పరిశీలన సమాప్తి: ప్రాథమిక ఏర్పాట్లు పూర్తి

బాపట్ల, జూన్ 4 బాపట్ల పట్టణంలో కాలేజి స్థాపనకై బాపట్ల ఎడ్యుకేషనల్ సొసైటీవారు చేస్తున్న కృషి త్వరలో ఫలించబోతున్నది. రవికలు, పేదలు ధారణ్యం లేకుండా విరాళాలు ధారాళంగా అందుతున్నవి ఈ సందర్భంగా ఆంధ్రా యూనివర్శిటీ పరిధిలో నియమించబడిన కమీషనువారు బాపట్లకు విచారణ నిమిత్తం వచ్చారు కమీషనుకు ఆంధ్రా యూనివర్శిటీ కాలేజీల ప్రిన్సిపాల్ ప్రొఫెసరు ఎస్ వెంకట్రామన్ అధ్యక్షుడు ప్రొఫెసరు పి ఎస్, గణపతి, డాక్టరు పి తిరుమలరావు ప్రొఫెసరు బి పర్వతీశరావుగారు ఇతర పెద్దలు, ఎడ్యుకేషనల్ సొసైటి అధ్యక్షుడు డాక్టరు కె ఎస్ కృష్ణమూర్తి, కార్యదర్శి శ్రీ కె ప్రభాకరరావు ఇతర పురప్రముఖులు అనేకమంది యూనివర్శిటి కమీషనువారికి కళాశాల ఆవరణలో పూలమాలలు వేసి స్వాగతమిచ్చారు అతరాత కమీషను సభ్యులు కాలేజీకి కట్టడాలు చిన భవనాలు కనీసం 12 ఎకరాల స్థలాన్ని, ప్రస్తుతం కాలేజి పుంచదలచిన మునిసిపల్ హైస్కూలు భవనాలను పరిశీలించారు మునిసిపల్ ఆఫీసుపక్క మునిసిపల్ ఛైర్మన్ శ్రీ కాకుమాను భావనారాయణ స్వాగతం చెప్పి అతిథులకు తేనీటిందు చేశారు పోస్టల్ వగైరాలకు భవనాల కొరకు తూర్పు ప్రధాన భవనమునూడా పరిశీలించారు అనంతరం సాయంత్రం కార్యనిర్వాహకులతో ఆర్థిక ఇతర వ్యవహారాలపై క్షుణ్ణంగా చర్చలు జరిపారు వెంటనే తమ రిపోర్టును చైన్ చాన్సలర్‌కు సమర్పించగలమని ప్రొఫెసర్ వెంకట్రామన్ చెప్పారు

ఈ సంవత్సరం జూలై 15వ తేదీ నాటికి అర్టు అండు సైన్సు పిల్లకుల్లతో సంయుక్త క్లాసులతో కాలేజి ప్రారంభించగలరని అధికారవర్గాలద్వారా తెలుస్తున్నది ఈ కాలేజికి "బాపట్ల కాలేజి ఆఫ్ ఆర్ట్సు అండ్ సైన్సెస్" అని నామకరణం చేయాలని పాలకవర్గ సమావేశంలో తీర్మానించారు

ఇటీవల చైర్మన్ శ్రీ కాకుమానారాయణ అధ్యక్షతన జరిగిన మునిసిపల్ కౌన్సిల్ ప్రత్యేక సమావేశంలో ఈ కాలేజికి ప్రతియేటా ఐదు వేల రూపాయల విరాళాన్ని శాశ్వత ఖర్చుకు నిమిత్తం ఇవ్వాలని తీర్మానించారు నిమ్మకాయల గ్రామం కాలేజి నిర్మించేందుకు తయారయేంతవరకు కాలేజికి ఇచ్చుటకు తీర్మానించారు గుంటూరుజిల్లా మొత్తం రాష్ట్రంలోనే కాక్కి అధికవర్గాలలో పైన్యాన్ని కాలేజిలు కలిగివున్నది. ఆ దుల్ ప్రదేశ స్థానము బాపట్ల తాలూకాది

బొంబాయిలో భారీ వర్షాలు

బొంబాయి, జూన్ 3: బొంబాయిలో నేటిపొద్దుగుంకం భారీ వర్షాలుకురిసి రాకపోకలకు పెద్ద ఆటంకాన్ని కల్గించాయి నగరంలో వాలాపోట్ల రోడ్ల మీద మోకాళ్ళలోతు నీళ్లు నిలిచాయి. రైలుమార్గం తాలూకు విద్యుత్ రథులు తెగి రైళ్ల రాకపోకలు గూడా ఆటంకంకల్గింది. మధ్య బొంబాయిలో విద్యుత్‌లోపంవల్ల ప్రజలు నానాతిప్పలు పడ్డారు

ఏజెంట్లు కావలెను

ఆదర్శ కలము పేరాకు అప్పు చోట్ల ఏజెంట్లు కావలెను రు 120/- వరకు ఆదాయము, అలవెన్సులు పెరగుతుతగిన కమీషను

ADARSH CHEMICAL WORKS
P B 87 (A P M)
JULLUNDUR CITY

నోటీసు

ఇందుమూలమున యావన్మందికి తెలియ పర్చునదేమనగా, తిరువత్తియూరు, మద్రాసు-19 నందలి శ్రీ పి పి లిమిటెడ్ వారి సెంట్రల్ వర్క్‌షాపుల వర్కర్సుగుమాస్తా శ్రీ టి శ్రీ బాలకిరామ్ 25-5-63 తేదీనుండి మా నర్సరీలో పనియు, వారితో సైన్ చేసికొనువారి వ్యక్తులుగాని, పరముణగాని, కంపెనీలుగాని ఇరువగల లావాదేవీలకు వారే బాధ్యులగుదురు

ఫార్ ది శ్రీ పి పి లిమిటెడ్
పి కృష్ణారావు
ఫార్ జనరల్ మేనేజరు

ఎల్లప్పుడూ వాడండి
మేలిరకపు ఉక్కు
VSRM
ఎనిమిది పలకల గడ్డపారలు
చదరపు ఉలి బార్లు
నాగటి కర్రు బార్లు
స్ప్రింగ్ ఉక్కుచట్టాలు
రౌండ్లు, చదరములు
తయారు చేసేవారు
విరుధునగర్ స్టీల్ & రోలింగ్ మిల్సు లిమిటెడ్
సేల్స్ డిపో,
10, స్ప్రింగర్ వీధి, మద్రాసు-3
ఫోన్ 33134 తంతి PASUMAS

CALENDAR WATCH NO 94
Gtd. 5 Years
7 JEWELS 35/
7J SUPERIOR 40/
7J CALENDAR 50/
WATERPROOF Chrome Steel Indicates date and time
Size 10½
FREE INDIA WATCH Co.
POST BOX No 676S CAL. 7

తుపాను దెబ్బతిన్న కుటుంబాల అవస్థ

ఆగర్తాలా, జూన్ 3 తుపాను దెబ్బతిన్న పెట్టగాంగ్‌జిల్లాలోని చార్‌పరత్ పంచాయతీ పరిధిలో గ్రామాలలోని 16 కుటుంబాలు కాలిపడటం ఇవటికి పిడుగుపాటుతో జిల్లాదూరంలో ఉన్న వారినాను చేసుకున్నాయి

ఈ గ్రామాలలో సిరు 10-12 అడుగుల లోతువరకు నీరుండి పుట్టుదని తమ ఇళ్లు కుడుచుకుని పోయాయని వారు తెల్పారు తుపాను ఫలితంగా ఈ రెండు గ్రామాలలో మరణించారు 800 మంది



మెక్కాకు ఉత్తరంగా 210 మైళ్ళ దూరంలో మెదీనా అనేచోటవున్న మహమ్మదు ప్రవక్త గోరీ

వివాహ ఆహ్వానము

నా కుమారుడు చి॥ సత్యనారాయణమూర్తికి జయపురు (కోరాపుట్, ఒరిస్సా) నివాసస్తులైన శ్రీ జనపరెడ్డి రామకృష్ణారావు నాయుడుగారి కుమార్తె చి॥ సౌ॥ ప్రభావతి నిచ్చి కన్యాదాన గృహమునందు యీనెల 6 వ తేదీ గురువారం వివాహము జరుగునటుల నిశ్చయింపబడినది ఈ వివాహమునకు నేను స్వయముగా ఆహ్వానింపజాలని, బంధుమిత్రులందరు యిదే నా స్వీయాహ్వానముగా భావించ ప్రార్థన

ద్వారం హౌస్
మద్రాస్-5
ద్వారం వెంకటస్వామినాయుడు

సంస్కృత భాషలో పరిశోధనకు ఉపకార వేతనాలు

సంప్రదాయ సిద్ధమైన సంస్కృత విద్యలో పండితులైన వారు సంస్కృతములో పరిశోధన జరుపుటకై 20 ఉపకార వేతనములను ఇవ్వడానికి దరఖాస్తులు కోరబడుచున్నవి ఈ ఉపకారవేతనములు కేంద్ర సంస్కృత పరిషత్తు నూతనమైన ఇవ్వబడతాయి

విలువ నెలకు రూ 150

కాలపరిమితి రెండు సంవత్సరాలు కేవలం పరిశోధన పూర్తి అయేవరకూ—పిహెచ్ డి ముందు అయితే అది

విషయములు పరిశోధనకు (ఎ) క్లిష్టమైన శాస్త్ర విషయాలను వ్యాఖ్యతో ప్రచురణకు సిద్ధముచేయుట (బి) విగూఢమైన విషయములకు, పద్ధతులకు పరిభాషకు వ్యాఖ్యానమును సిద్ధపరచుట (సి) ఒకరచనలో లేక ఒకప్రత్యేక పద్ధతి మరియు/లేక దానిలో వృద్ధి (డి) విశ్వవిద్యాలయాలలో సంస్కృతపరిశోధనకు సాధారణంగా తీసుకోవలసిన విషయాలు

వయోపరిమితి మొదలడలేదు అయినా 40 సంవత్సరాలలోపు వయస్సుగల పండితులకు ప్రాధాన్యం ఇవ్వబడుతుంది

విద్యార్హతలు విశ్వవిద్యాలయములకాని, రాష్ట్రప్రభుత్వముగాని ప్రాచ్యభాషాధ్యయనములో నిర్వహించిన అత్యున్నతపరీక్షలో సంస్కృతమున మొదటితరగతి డి/డిప్లమా పొందివుండాలి ఆసాధారణ పరిస్థితులలోరెండవతరగతి వచ్చినవారిని కూడా పరిశీలించబడతారు

దరఖాస్తులు చేరవలసిన ఆఖరు తేదీ 1963 జూలై 31

దరఖాస్తు ఫారములకు ఎక్కడ వివరాలకు ఈ క్రింది చిరునామాకు వ్రాయండి

సెక్షన్ ఆఫీసర్, సంస్కృత విభాగం
విద్యామంత్రిత్వ శాఖ
రూమ్ నెం. 72, ఎమ్ బ్లాక్, న్యూఢిల్లీ-2

DA 63/96

గంటల పంచాంగం

శ్రీ శోభకృన్నామ సం॥ జ్యేష్ఠ శుద్ధ త్రయోదశి

1963 సం॥ జూన్ 5 బుధవారం బు॥ త్రయోదశి వ. 10-7; విశాఖ రా 11-52 వరకు తె 4-17 త శు॥ చతుర్దశి జూన్ 6 గురువారం గు॥ చతుర్దశి వ 12-12 అనూరాధ రా 2-24 శేషవర్జ్యం 6-3 కు

ఆంధ్రపత్రిక

ఒడుతేయుచి యొపరించిన
క్షణమున యజ్ఞపియము తన మనంబువకగు దా
కొరుబలు వని పేయుకునికి
పరాయణము పరమధర్మవథమున కెల్ల
(మహాభారతము)

శ్రీ శోభకృన్నామ సం॥ జ్యేష్ఠ శుద్ధ త్రయోదశి బుధవారం

స్వర్ణ నియంత్రణ

సువర్ణ నియంత్రణం జయప్రదం అవుతుందని కేంద్ర ప్రభుత్వమేమైనా అనుకున్నదేమోగాని దేశంలో మరెవరూ అనుకోలేదు. అందువల్ల ఆ నియంత్రణవిధానం విఫలమవుతున్నదంటే ప్రభుత్వానికేగాని మరెవరికీ ఆశ్చర్యం కల్గదు; అంతేకాదు, విచారం అంతకన్నా కల్గదు ఇది ఎందువేతనంటే దేశంలో ప్రజలకు ఇష్టంలేని, ప్రజల ఆమోదాన్ని పొందని ఒక విధానాన్ని ప్రభుత్వం అమలు జరపడానికి పూనుకున్నది, అందువల్ల ప్రభుత్వం ఆలోచించని సమస్యలు, ఆలోచించినా ఉదాసీనంగా వుంటే జరిపోతుందని భావించిన సమస్యలు చాలా ఉత్పన్నమైనాయి అందువేత ఇప్పుడు సువర్ణ నియంత్రణం పద్ధతి బాగా విఫలమైనందువల్ల ప్రభుత్వ విధానంలో మార్పు వస్తే ఇప్పుడు ఏర్పడిన జనకంటకమైన సమస్యలు వాటంతట అవి తీరిపోతాయి, కాబట్టి ఇది విఫలమైనందుకు ఎవరో ఒక కన్నీటి బొట్టుకూడా రాల్చగు

ఈ సువర్ణ నియంత్రణ మున్నది ఏదో బ్రహ్మాండమైన పాంఘిక సంస్కరణ అని ప్రభుత్వం భావించి, కొంతమంది దానికోసం ఎంత బాధపడినా ఫరవాలేదనే దృష్టితో వ్యవహరిస్తూ వచ్చింది ఈనియంత్రణంవల్ల కేలకోద్దీ స్వర్ణకారులు నిరుద్యోగులైనా ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదు. పైగా ఇక్కడ విచిత్రం ఏమంటే నిరుద్యోగులైనవారికి ప్రత్యామ్నాయ వృత్తులు చూపించవలసిన బాధ్యత తనదికాదన్నట్లు ప్రభుత్వం వ్యవహరిస్తున్నది సంఘాన్ని సంస్కరించడానికి పూనుకున్నప్పుడు సంస్కరణవల్ల వచ్చే సాధకబాధకాలన్నిటిని పూర్తిగా ఆలోచించి, వాటిని పరిష్కరించడానికి సరియైన మార్గాలేమిటో ఆలోచించకుండా మరీ అమలు జరపడం ఉత్తమ లక్షణం అదే సభ్యత కూడాను అట్టి ఆలోచన లేకుండా ఎవరేమైతే ఏమి అనే వైఖరితో వ్యవహరిస్తే జనం విపరీతమైన కష్టాలలోను కావడమే కాకుండా ప్రభుత్వంపట్ల విముఖులు కూడా అవుతారు ఈ మధ్య జరిగిన ఉపఎన్నికలలో ప్రధాన నియోజకవర్గాల ఫలితాలను సమీక్షించిచూస్తే, ఈ వైపు నన్యం ఎంతదూరం కల్గిందో మాత్రమేగాక సువర్ణ నియంత్రణ మొదలైన ప్రజలపై భారాన్ని అధికంచేసే విధానాలను వారు ఏ విధంగా తిరస్కరించిందీకూడా వ్యక్తమౌతుంది

ప్రభుత్వం యుక్తాయుక్త విచక్షణతో వ్యవహరించదలిస్తే బహు జటిల సమస్యలను సృష్టిస్తున్న ఇట్టి శుష్కవిధానాలను అనుసరించడం మానుకోవాలి. బంగారు నిబంధనల వల్ల ఏయే లక్ష్యాలు సాధిద్దామనుకున్నారో వాటిలో ఒకటికూడా లక్ష్యమైనట్లు కన్పించదు. దేశంలో వారి దగ్గర వీరిదగ్గర వున్నదని అనుకున్న బంగారం ఎంత మాత్రం బయటికి రాలేదు. 14 సన్నాల బంగారం సగలు అంతగా చలామణీలోకి రావడం లేదు. బంగారంలో దొంగవ్యాపారం కొత్త మార్గాలలో బడుతున్నట్లు కొన్నికొన్ని సందర్భాలలో ప్రభుత్వమే అంగీకరిస్తున్నది విదేశాలలో రూపాయివిలువ పెరగడం మొదలైన వాదనలన్నీ భ్రమతో కూడినట్టి వనిపిస్తుంది

దేశంలో రూపాయి విలువ పెరిగితే అది నిజంగా సంతోషించవలసిన విషయమే, కాని అది సంభవించలేదు. ధరలు విపరీతంగా పెరుగుతూవున్నందువల్ల రూపాయి విలువ చితికిపోతున్నది. దీనికి బంగారం నిబంధనలకు సంబంధం వున్నదనడానికి కొంత ఆస్కారం లేకపోలేదు. అన్నింటికంటే ఈ బంగారపు నిబంధనల పద్ధతి రైతుమీద గట్టిగా దెబ్బతీసి అధికోత్పత్తి మార్గాలకుకూడా అడ్డువస్తున్నది. ఈ మధ్య బంగారపు శాకట్టు పద్ధతిలో కొన్ని మార్పులుచేసినా అది అంతగా ఫలవంతం అవుతుందనే ఆశ కనిపించదు. బంగారంమీద పూర్వం పుట్టినట్లు ఇప్పుడు అవ్వపుట్టడం లేదు, పుట్టినా పూర్వం పుట్టినంత పుట్టడంలేదు. ఈ విధంగా అనేక వర్గాలకు ఈ సువర్ణ నియంత్రణ బాధకరంగా పరిణమించడంతప్ప మరో విశేషాన్ని దేన్నీ సాధించలేదు ఇప్పుడే ఇన్నికష్టాలకు, జటిల సమస్యలకు, అనేక అనాచారాలకు దారితీసిన ఈ పద్ధతి ముందు ముందు ఇంకా ఎట్టి విపరీతాలకు అపకారాలకు దారి తీస్తుందో ప్రభుత్వం ఆలోచించుకోవాలి అంతేగాక ప్రజలకు ఇష్టంలేని కష్టాలను కల్గించే ఈ విధానాన్ని అనుసరించడంలో వున్న సుఖం ఏమిటోకూడా ప్రభుత్వం శ్రద్ధగా పునఃపరిశీలన చేయాలి

జీవిత భీమా

ముస్కుందు నిర్బంధం కాగలదని మొరార్జీ

న్యూఢిల్లీ, జూన్ 4: ఏదో ఒకరోజున జీవితభీమాను నిర్బంధం చేయవలసి వుంటుందని కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నేడిక్కడ వెల్లడిచేశారు

జాతీయ పొదుపుకేంద్ర సలహామండలి సమావేశానికి ప్రారంభోత్సవం జరుపుతూ వారు ప్రజలకు పొదుపుచేసే అలవాటువస్తే తప్ప నిర్బంధ జీవితభీమాను ప్రవేశపెట్టటం సాధ్యంకాదని ఈ అలవాటును వేర్పటమే నిర్బంధపొదుపు పథకం లక్ష్యమని చెప్పారు

రక్షణ అభివృద్ధి కార్యక్రమాల విషయమై గత కొద్దివేలో దేశంలో ఖర్చు పెరిగిందని ప్రతిపక్షంవారు స్వచ్ఛందంగానో నిర్బంధంగానో జాతీయపొదుపు ఉద్యమంలో పాల్గొంటేనే ప్ప దేశం తనవర్చును భరించలేదని వారు చెప్పారు

మండలి అధ్యక్షురాలు శ్రీమతి తారకేశ్వరీ సిన్హా నిర్బంధ పొదుపు పథకం లక్ష్యాలు ప్రజలకు వర్తించే గట్టివర్గాల ఆదాయ అదనపు సొధన పంపిణీని సమీకరించటానికి దేశం సాధ్యమైన మార్గాలన్నిటిని అన్వేషించవలసియున్నదని వారు తెల్పారు

పవిత్రయాత్రాస్థలం మక్కా

రచన: సామి హెచ్. అబూద్

